TIMES OF VARTHA (31-12-23)ff_times of varha main (13-2).qxd 12/31/2023 6:08 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

SCAN ME

తెలంగాణ | ఆదివారం, 31 - డిసెంబర్- 2023 | సంపుటి : 16 | సంచిక : 177 | పేజీలు 10 | వెల : 6/-


## బడిలేని ఊరుండొద్దు



- బడిలని ఊరు ఉండకుండా చూడాల్సిందే
- చదువుకోసం పట్టణాలకు వెళ్లే దురవస్థ రాకూడదు
- డిఎస్సీ ద్వారా ఉపాధ్యాయులను నియమించండి
- ఉమ్మడి జిల్లాకో కిల్ సెంటర్ ఏర్పాటు చేస్తాం
- విద్యాశాఖపై సమీక్షలో సిఎం రేవంత్ కీలక నిర్ణయం

**హైదరాబాద్,డిసెంబర్30 :** తెలంగాణలోని పంచాయతీల్లో బడి ఉండాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. బడిలేని గ్రామం ఉండరాదని అన్నారు. రాష్ట్రంలో ఎంత చిన్న గ్రామమైన, మారు మూల తాండా అయినా తప్పకుండా ఒక ప్రభుత్వ పాఠశాల ఉండాల్సిందే. ఏ ఒక్క బాలబాలికలు చదువు కోసం ఇతర గ్రామాలకు, పట్టణాలకు పోయే పరిస్థితి ఉండొద్దు. విద్యార్థులు లేరనే నెపంతో మూసివేసిన అన్ని పాఠశాలను తెరిపించాలని ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో మూసేసిన పాఠశాలలు వందల సంఖ్యలో ఉన్నాయి. సచివాలయంలో విద్యాశాఖ అధికారులతో సిఎం రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ....తెలంగాణలో బడి లేని పంచాయతీ ఉండొద్దన్నారు. ఎంతమంది పిల్లలున్నా ప్రభుత్వ పాఠశాలను నడపాల్సిందేనని రేవంత్రెడ్డి ఆదేశించారు. దీనికోసం వెంటనే మెగా డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయులను భర్తీకి చర్యలను తీసుకోవాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయడానికి డిఎస్సీ నిర్వహించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

మిగతా 10లో..

## సింగరేణికి 19వేల కోట్ల అప్పులు



- విద్యుత్ సంస్థలను నిండా ముంచిన బిఆర్ఎస్
- డిస్కంలకు 28వేలకోట్ల అప్పులు
- భద్రాద్రి, యాదాద్రిల పేరుతో 50వేల కోట్లు
- శ్వేతపత్రాల ద్వారా వివరించే యత్నం చేశాం
- భద్రాద్రి ప్లాంట్‌ను పరిశీలించిన డిప్యూటి సిఎం భట్టి

**భద్రాద్రి కొత్తగూడెం,డిసెంబర్30 :** విద్యుత్ సెక్టార్‌ను గత ప్రభుత్వం అప్పుల ఊబిగా మార్చిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మరోమారు విమర్శించారు. ఉన్న లెక్కలను తాము నిగ్గు తేలుస్తతున్నామని అన్నారు. భద్రాచలం పవర్ ప్లాంట్‌ను ఆయన శనివారం పరిశీలించారు. బీటీపీఎస్‌ను పరిశీలించడానికి, అవగాహన చేసుకోవడానికి, రివ్యూ రూపేనా తెలుసుకున్నానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అనంతం మీడియాతో మాట్లాడుతూ.. అన్ని శాఖలలో అందివచ్చిన కాడికి అప్పులు చేసిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం

మిగతా 10లో..

## ఆరుకోట్లు దాటిన మహిళల ఉచిత ప్రయాణం

- 80 కొత్త బస్సులను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్,డిసెంబర్30 :** ఇప్పటివరకు మహాలక్ష్మి పథకం ద్వారా 6 కోట్ల మహిళలు ప్రయాణించారని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్టీసీ సంస్థను కాపాడుకోవడం, కార్మికుల సంక్షేమం తమ ప్రభుత్వం ప్రథమ కర్తవ్యమని స్పష్టం చేశారు. నగరంలోని ఎన్టీఆర్ మార్గ్‌లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద 80 కొత్త బస్సులనుమంత్రి పొన్నం ప్రభాకర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని సంచలన నిర్ణయం తీసుకున్నామున్నారు. అన్ని బకాయిలు విడతాలవారిగా చెల్లిస్తామన్నారు. 100 శాతం ఆక్యుపెన్సీ దాటిందన్నారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తా మన్నారు. ఆర్టీసీ బస్టాండ్లలో శాంతిభద్రతలకు ఇబ్బంది కలుగకుండా మహిళలకు రక్షణ చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్టీసీ నష్టాలను తొలగించేందుకు తాను చొరవ తీసుకుంటానని.. త్వరలో సీఎం రేవంత్ రెడ్డి 1000 ఎలెక్ట్రిక్ బస్సులు ప్రారంభిస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ప్రభుత్వం తీసుకువచ్చిన మహాలక్ష్మి పథకానికి మంచి రెస్పాన్స్ వస్తోందని టీఎస్ఆర్టీసీ

మిగతా 10లో..

## ఆధునీకరించిన అయోధ్య స్టేషన్

- అయోధ్యధామ్ రైల్వే స్టేషన్ ప్రారంభం
- యోగితో కలసి ప్రారంభించిన ప్రధాని మోడీ
- రోడ్‌షోతో ఆకట్టుకున్న ప్రధాని



**అయోధ్య,డిసెంబర్30 :** అయోధ్య రైల్వే స్టేషన్‌ని ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. సిఎం యోగి ఆదిత్యనాథ్‌తో కలసి ప్రధాని మోడీ ప్రారంభించారు. అలాగే పలు రైళ్లకు కూడా పచ్చజెండా ఊపారు. ఇప్పటికే ఉన్న స్టేషన్‌కి కొత్త హంగులు అద్ది మరింత అందంగా తీర్చి దిద్దారు. దీనికి అయోధ్య ధామ్ జంక్షన్ అని నామకణం చేవారు. దీనిని ఆధునీకరించేందుకు ప్రభుత్వం రూ.240 కోట్లు ఖర్చు చేసింది. లిఫ్టులు, ఎస్కలేటర్‌లు, వెయిటింగ్ హాల్స్, క్లాక్‌రూమ్స్‌తో పాటు ఫుడ్ ఎ÷-లాజాలు ఏర్పాటు చేసింది. రామ మందిర ఆకృతిలోనే స్టేషన్‌ని తీర్చి దిద్దారు. ఆ తరవాత యోగి ఆదిత్యనాథ్, కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో కలిసిస్టేషన్‌ని పరిశీలించారు. అంతకు ముందు ప్రధాని నరేంద్ర మోదీకి ఎయిర్‌పోర్ట్‌లో స్వాగతం పలికారు యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్. ఆయనతో పాటు రాష్ట్ర గవర్నర్ ఆనందీబెన్ పటేల్ కూడా ఉన్నారు. రైల్వే స్టేషన్‌కి చేరుకునే క్రమంలో ప్రధాని మోదీ మెగా రోడ్ షో నిర్వహించారు. ఆయన అభిమానులు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకుని దారి పొడవునా ఆయనకు అభివాదం చేశారు. ఇదే స్టేషన్‌లో ఆరు వందేభారత్ రైళ్లతో పాటు, రెండు అమృత్ భారత్ రైళ్లకు పచ్చజెండా ఊపారు. పుష్‌పుల్ టెక్నాలజీతో

మిగతా 10లో..

## తమిళనాట ఘోర రోడ్డు ప్రమాదం

- టీకొట్టులోకి దూసుకెళ్లిన ట్రక్కు
- ఘటనలో ఐదుగురు దుర్మరణం

**చెన్నై,డిసెంబర్30 :** తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. అదుపుతప్పి ఓ ట్రక్కు టీ షాపులోకి దూసుకెళ్లిన ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటన శనివారం తెల్లవారుజామున పుదుక్కోట్టై జిల్లాలో తిరుచ్చి - రామేశ్వరం జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తిరుచ్చి - రామేశ్వరం హైవేపై వేగంగా దూసుకొచ్చిన ఓ ట్రక్కు.. అదుపుతప్పి రోడ్డు ప్రక్కనున్న టీ షాపులోకి దూసుకెళ్లింది. టీషాపు ముందు పార్క్ చేసి ఉన్న వాహనాలను ఢీకొట్టుకుంటూ దూసుకెళ్లడంతో అక్కడికక్కడే ఐదుగురు మృతి చెందగా.. మరో 19మంది గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘట నాస్థ లానికి చేరుకుని క్షతగాత్రులను చికిత్స కోసం ప్రభుత్వ మెడికల్ కళాశాల ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేయనున్నట్లు పోలీసులు తెలిపారు.

## అయోధ్యలో ప్రధాని మోడీ ఆసక్తికర పర్యటన

10లో..

## ప్రజాపాలన దరఖాస్తుల అమ్మకాలపై సీఎం ఆగ్రహం

10లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
31-12-2023
2

## ప్రతి ఒక్కరి దరఖాస్తు స్వీకరిస్తాం..



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి

ప్రతి ఒక్కరి నుండి దరఖాస్తు తప్పనిసరిగా స్వీకరిస్తామని జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. శనివారం మహబూబాబాద్ మండలం అయోధ్య గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమంలో సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజా పాలన కార్యక్రమం క్రింద ప్రతి ఒక్కరి నుండి దరఖాస్తు స్వీకరిస్తామని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ప్రజలు సమన్వయం పాటించాలని, ఆందోళన చెంది దరఖాస్తు ఫారం లో తప్పులు నింపరాదని అధికారులను అడిగి తెలుసుకోవాలన్నారు. జనవరి ఆరవ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఉంటుందన్నారు. దరఖాస్తులను జిరాక్స్ తీయించరాదని అర్హులైన వారు ఉచితంగానే ప్రభుత్వ అధికారుల నుండి దరఖాస్తు పొందవచ్చునన్నారు. ప్రభుత్వం ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని సంక్షేమ పథకాలను అమలు పరచేందుకు దరఖాస్తుల స్వీకార కార్యక్రమం చేపట్టిందన్నారు అభయ హస్తం కింద గ్యారెంటీ ల పథకాలకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రమాదేవి, ఆర్డీఓ అలివేలు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ కోల సత్యం, ఎంపీటీసీ మిట్ట గంటి రామ్ రెడ్డి, ఇన్చార్జ్ పంచాయతీ సెక్రెటరీ కుటుంబరావు అధికారులు ప్రజా ప్రతినిధులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# కస్టమ్ మిల్లింగ్ వేగవంతంగా జరిగేలా పకడ్బందీ చర్యలు

**వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



రైస్ మిల్లులకు సీఎంఆర్ కింద కేటాయించిన ధాన్యాన్ని త్వరితగతిన మిల్లింగ్ జరిపి నిర్దిష్ట కొత్త మేరకు ఎఫ్.సి.ఐకు బియ్యం నిల్వలు చేరవేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి కలెక్టర్లకు సూచించారు. పౌర సరఫరాల శాఖ కమిషనర్ డీ. ఎస్. చౌహన్ తో కలిసి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో సీ.ఎం.ఆర్ లక్ష్య సాధనపై సమీక్ష జరిపారు. జిల్లాల వారీగా పెండింగ్ లో ఉన్న మిల్లింగ్ కోటా నిల్వలను ప్రస్తావిస్తూ, ఇప్పటికే ఈ నెల 31 నాటితో ఎఫ్.సి.ఐ కి బియ్యం నిల్వలు చేరవేయాల్సిన గడువు పూర్తవుతోందని గుర్తు చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సాధ్యమైనంత త్వరగా మిల్లింగ్ ను పూర్తి చేయించి బియ్యం నిల్వలు భారత ఆహార సంస్థకు చేరవేసేలా పర్యవేక్షణ జరపాలన్నారు. ఈ విషయానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ, క్షేత్రాస్థాయిలో గట్టిగా కృషి చేయాలని సూచించారు. ముఖ్యంగా ఉప్పుడు బియ్యం నిల్వలు కోటాకు అనుగుణంగా అందించేలా చొరవ చూపాలన్నారు. ప్రతి రైస్ మిల్లులోనూ పూర్తి సామర్థ్యానికి అనుగుణంగా మిల్లింగ్ జరిపేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కోటాకు అనుగుణంగా మిల్లింగ్ చేసిన బియ్యం నిల్వలు భారత ఆహార సంస్థ గోడౌన్లకు చేరేలా అధికారులు సమిష్టిగా కృషి చేయాలని హితవు పలికారు. అదేవిధంగా పీ.డీ.ఎస్ బియ్యం రీసైక్లింగ్ దందాను నిరోధించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేద కుటుంబాలకు అందించే రేషన్ బియ్యం పక్క దారి పట్టకుండా గట్టి నిఘా ఉంచాలని, అక్రమార్కులను గుర్తించి కఠినంగా వ్యవహరించాలని సూచించారు.



**మిల్లింగ్ వేగవంతం చేశాం.. కలెక్టర్..**

కస్టమ్ మిల్లింగ్ అంశంపై కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు స్పందిస్తూ, జిల్లాలోని రైస్ మిల్లర్లకు స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశిస్తూ సీ.ఎం.ఆర్ మిల్లింగ్ వేగవంతం చేశామని మంత్రి దృష్టికి తెచ్చారు. మిల్లింగ్ పూర్తయిన వెంటనే బియ్యం నిల్వలను ఎఫ్.సీ.ఐ గిడ్డంగులకు చేరవేస్తున్నామని అన్నారు. నెల రోజుల్లో సీ.ఎం.ఆర్ మిల్లింగ్ వంద శాతం పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నామని తెలిపారు. ఖరీఫ్ లో కేటాయించిన సీ.ఎం.ఆర్ ధాన్యం మిల్లింగ్ ను పూర్తి చేసిన రైస్ మిల్లులకే రబీలో ధాన్యం కేటాయిస్తామని రైస్ మిల్లర్లకు స్పష్టంగా చెప్పడం జరిగిందని అన్నారు. సంబంధిత అధికారులు రైస్ మిల్లులను సందర్శించి కేటాయించిన ధాన్యం నిల్వలు ఎంత, వాటిలో ఎంత ధాన్యం మిల్లింగ్ జరిపారు, ఇంకనూ మిగిలిన ధాన్యం అందుబాటులో ఉందా లేదా అన్నది స్టాక్ రిజిస్టర్ ఆధారంగా క్షేత్ర స్థాయిలో ఒక్కో రైస్ మిల్ వారీగా పరిశీలన జరుపుతున్నారని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కస్టమ్ మిల్లింగ్ రైస్ సకాలంలో అందించేలా పకడ్బందీ పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ పి. యాదిరెడ్డి, డీఎస్ఓ చంద్రప్రకాష్, సివిల్ సప్లయిస్ డీ.ఎం జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కుల సంఘం 50 వసంతాల కరపత్రాల ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



పౌర హక్కుల సంఘం నిజామాబాద్ ఉమ్మడి జిల్లా కమిటి సమావేశం ప్రగతినగర్ లో మువ్వా నాగేశ్వర్ రావు అధ్యక్షతన జరిగగింది. ఈ సమావేశంలో పౌర హక్కుల సంఘం 50 వసంతాల సభలు ఆహ్వాన సంఘం కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం పలు తీర్మానాలు చేశారు. ఇందులో భాగంగా మంచిప్ప - కొండెం చెరువు ప్రాజెక్టు రీడిజన్ రద్దు చేసి పాత డిజైన్ ప్రకారం ప్రాజెక్టు నిర్మాణం చేయాలని, బాధితులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని, 2024 మార్చి 9,10 తేదీలలో హైదరాబాద్ లో జరిగే పౌర హక్కుల సంఘం 50 వసంతాల సభలు విజయవంతం చేయాలని, ఎన్సిఎస్ఎఫ్, ఎన్ఎస్ఎఫ్ షుగర్ ప్రాక్టరీలను పునరుద్దరణ చేయాలని, సర్వే నంబర్ 106, ముబారక్ నగర్ శివారు లోని 14 ఎకరాలలో క్రీడాప్రాంగణ ఏర్పాటు చేయాలని, సుఖ్ జిత్ స్టార్చ్ మిల్ నుంచి విలువడే విషవాయువులపై, కలుషిత నీరు పూలంగ్ నది నీటిని కలుషితం చేస్తున్న దానిపై చర్యలు తీసుకోవాలని పలు డిమాండ్ పరిష్కరించాలని తీర్మానాలు చేశారు. ఈ సమావేశంలో కొంగర శ్రీనివాస్ రావు, వి. సంగం, భూమన్న, జెలందర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

## యూనివర్సిటీలో ఆరోగ్య కేంద్రం ఉండి డాక్టర్ లేని దుస్థితి

**అధికారులు చోద్యం చూడడం దారుణం**

**యూనివర్సిటీలోని హెల్త్ కేర్ వద్ద వినూత్న నిరసన చేసిన ఎన్ఎస్‌యు నాయకులు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




తెలంగాణ యూనివర్సిటీలో ఆరోగ్య కేంద్రం ఉన్నప్పటికీ అందులో డాక్టర్ లేని దుస్థితి నెలకొందని ఎన్ఎస్‌యు నాయకులు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ అధ్యక్షుడు శ్రీశైలం మాట్లాడుతూ అధికారులు హాస్టలను సందర్శించడానికి సమయం లేదా..? యూనివర్సిటీలో హెల్త్ కేర్‌లో కనీసం టాబ్లెట్లు లేని దుస్థితి నెలకొని ఉన్న అధికారులు చోద్యం చూడడం దారుణమని వాపోయారు. హాస్టల్ సమస్యలను పరిష్కరించాలని, అధికారులు హాస్టల్లను సందర్శించాలని అనేకసార్లు వినతి పత్రాలు అందించిన పాలన యంత్రాంగం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. హాస్టల్లో నాణ్యత గల భోజనాన్ని అందించాలని ఆయన డిమాండ్ చేశారు. యూనివర్సిటీలో ఆరోగ్య కేంద్రం ఉంది కానీ అందులో డాక్టర్ గత రెండు నెలల నుంచి లేరన్నారు. కాబట్టి తక్షణమే డాక్టర్ ను నియమించి 24/7 అందుబాటులో ఉంచాలని యూనివర్సిటీ అధికారులను విన్నవించుకుంటున్నాం అన్నారు. ఈ నిధులతో క్రీడా మైదానం అభివృద్ధి, పరికరాల కొనుగోలు, అంతర్ యూనివర్సిటీ పోటీలకు వెళ్లే ప్రతి క్రీడాకారుడికి కిట్లు, రవాణా ఖర్చులు చెల్లిస్తారని కానీ రాష్ట్రంలో మూడో పెద్ద యూనివర్సిటీగా తెలంగాణ యూనివర్సిటీకి పేరు ఉన్న ఇక్కడ క్రీడలకు నిధులు ఇవ్వకపోవడం దురదృష్టకరం అన్నారు. యూనివర్సిటీ తరఫున ఇతర ప్రాంతాల్లో నిర్వహించే టోర్నీలకు వెళ్లే వారికి బడ్జెట్ లేదని చేతులు దులుపుకుంటున్న దుస్థితి నెలకొందన్నారు. స్పోర్ట్స్ సర్టిఫికెట్ వస్తే ఉన్నత చదువులు ప్రభుత్వ ఉద్యోగాల్లో ప్రాధాన్యం ఉంటుందని ఆశతో క్రీడాకారులు సొంతంగా ఖర్చులు భరిస్తూ టోర్నీలకు హాజరవుతున్నారన్నారు. యుజిసి నిబంధనల మేరకు యూనివర్సిటీలో 20 నుంచి 30 ఎకరాల్లో మేధానాలు ఉండాలి కానీ తెలంగాణ విశ్వవిద్యాలయంలో 577 ఎకరాల విస్తీర్ణంలో ఉన్నప్పటికీ స్టేడియం లేకపోవడం దురదృష్టకరమని కేవలం సాధారణ మైదానంతో సరిపెడుతున్నారన్నారు. కాబట్టి తక్షణమే ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్ వాకటి కరుణ యూనివర్సిటీని సందర్శించి ఇక్కడ ఉన్న సమస్యలను పరిష్కరించాలాని కోరుతున్నామన్నారు. అదేవిధంగా రిజిస్ట్రార్ కూడా హెల్త్ సెంటర్ ను సందర్శించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఎన్ ఎస్ యు ఐ వైస్ ప్రెసిడెంట్ మహేష్, అభినయ్, ప్రధాన కార్యదర్శి సాగర్ నాయక్, కార్యదర్శి రాజేందర్, రాము, విజయ్, అనిల్, గోవింద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ప్రగతి కోసమే ప్రజా న్యాయపీఠాలు

**జిల్లా జడ్జి సునీత కుంచాల**





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

మానవ సమాజంలో మానవ సంబందాలే ముఖ్యమని, కక్షలు, కార్పణ్యాలు విచ్చిన్నానికి దారి తీస్తాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్ పర్సన్ సునీత కుంచాల అన్నారు. పౌరుల మధ్య పొరపొచ్చాలు, పగలు, ప్రతీకారాలు అనేక అనర్థాలకు దారి తీస్తాయని, ప్రతి ఒక్కరూ హేతుబద్ధంగా జీవించడం అలవర్చుకోవాలని హితవు పలికారు. జిల్లాకోర్టు ప్రాంగణంలోని న్యాయ సేవసదన్ లో జాతీయ లోక్ అదాలత్ ను శనివారం జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు డిప్యూటీ పోలీస్ కమిషనర్ ఎస్. జయరాంతో కలిసి జిల్లా జడ్జి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజా సమూహాలు చట్టానికి లోబడి జీవించాలని, చట్ట వ్యతిరేకమైన జీవనశైలి, చర్యలకు దూరంగా ఉండాలన్నారు. వ్యక్తులతో వ్యవస్థ నిర్మాణం అయిందని, ఆ వ్యవస్థ కొన్ని నియమాలతో ముందుకు సాగుతోందన్నారు. వ్యవస్థ సాఫీగా సాగేందుకు చట్టాల అవసరం ఏర్పడిందని, చట్టాలను అనుకరించడ అందరి కర్తవ్యం అన్నారు. పౌరుల మధ్య దీర్ఘకాలిక శత్రుత్వాలు కొనసాగరాదనే లక్ష్యంతో లోక్ అదాలత్ లు నిర్వహిస్తూ, అన్ని రకాల సివిల్ దావాలు, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు పరిష్కరించడం జరుగుతున్నదని ఆమె వివరించారు. జిల్లా పోలీసు, కార్యనిర్వాహక వర్గాల సహకారంతో సివిల్, క్రిమినల్ కేసులే కాకుండా సామాజిక బాధ్యతగా పౌరసమాజ ప్రగతికి న్యాయసేవ సంస్థ వివిద కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని ఆమె వెల్లడించారు. జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, పదకొండేళ్ళుగా కొనసాగుతున్న ఒక సివిల్ వివాదాన్ని న్యాయసేవ సంస్థ సహకారంతో పరిష్కరించుకుని భీంగల్ భూనష్ట పరిహార బాధితులకు రూ. 3 కోట్ల 90 లక్షల బ్యాంకు చెక్ ను ప్రభుత్వం తరపున అందజేసి వివాదానికి ముగింపు పలికినట్లు తెలిపారు. ట్రాఫిక్ చలాన్లు వాహన దారులచే వసూలు చేయించడంలో హైదరాబాద్ మొదటి స్థానంలో ఉంటే నిజామాబాద్ జిల్లా రెండవ స్థానంలో నిలిచిందని ఆయన తెలిపారు. ఏ పరిష్కారమైన అది జిల్లా అభివృద్ధికి చిహ్నమేనని అన్నారు. సామరస్యపూర్వక పరిష్కారమే అన్ని సమస్యలను సమసిపోయేలా చేస్తుందన్నారు. భారతీయ వికాసానికి వ్యక్తుల వ్యక్తి గత బీమా పథకం ముఖ్యమని, కొన్ని రకాల ఆర్థిక సమస్యల పరిష్కారంలో బీమా ప్రీమియంలు క్రియాశీలకంగా నిలుస్తూ బాధితులకు ఊరటనిస్తున్నాయని కలెక్టర్ గుర్తు చేశారు. కాగా, మతపరమైన కేసులు తప్ప అన్ని రకాల రాజీపడదగిన క్రిమినల్ కేసులు లోక్ అదాలత్ లో పరిష్కారం అయ్యే విదంగా న్యాయసేవ సంస్థకు పోలీసు శాఖ తనవంతు బాధ్యతగా సహకరిస్తున్నదని అదనపు డీసీపీ జయరాం తెలిపారు.

## ప్రజా పాలన సభలలో అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండాలి

**కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన సభలకు వచ్చే ప్రజలకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సరిపడా సంఖ్యలో దరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉంచాలని, వాటిని సక్రమంగా నింపేలా సహకారం అందించాలన్నారు. జిల్లా కేంద్రంలోని 41వ డివిజన్ పరిధిలో గల చంద్రశేఖర్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని కలెక్టర్ శనివారం పరిశీలించారు. దరఖాస్తుల స్వీకరణకై ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్దకు వెళ్లి, వాటిని స్వీకరిస్తున్న తీరును పరిశీలన జరిపారు. మైనారిటీ ప్రజలు ఎక్కువ సంఖ్యలో ఉండడాన్ని గమనించిన కలెక్టర్, ఉర్దూ దరఖాస్తు ఫారాలు అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. ప్రజలకు తాగునీరు, నీడను అందించేలా షామియానాలు, కుర్చీలు తదితర సదుపాయాలను కల్పించాలని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సరిపడా కౌంటర్లను ఏర్పాటు చేసి అందరి నుండి దరఖాస్తులు స్వీకరించాలన్నారు. కాగా, అభయహస్తం ప్రజా పాలన దరఖాస్తులను ఎక్కడి నుండి తీసుకున్నారని కలెక్టర్ పలువురిని ఆరా తీశారు. దరఖాస్తులను ఉచితంగా అందించేలా అన్ని ఏర్పాట్లు చేశామని, ఎవరు కూడా మీసేవ, జిరాక్స్ సెంటర్ల నుండి తీసుకోకూడదని కలెక్టర్ సూచించారు. ఒక కుటుంబం వారందరు ఒకే దరఖాస్తు అందిస్తే సరిపోతుందని సూచించారు. కలెక్టర్ వెంట వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

## ఆరు మాసాల బ్యాంక్ లావా దేవిల లేక్కలు చూయించాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

గత పార్లమెంటు, శాసనసభ ఎన్నికల సందర్భంగా జరిగిన బ్యాంకు లావాదేవీలు, మద్యం అమ్మకాల వివరాలతో పాటు ప్రస్తుతం ఆరు మాసాలలో జరిగిన బ్యాంకు లావాదేవీలు, మద్యం అమ్మకాల వివరాలు వెంటనే అందజేయవలసినదిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో వ్యయ సునిశిత నియోజక వర్గాల గుర్తింపు(ఈ ఎస్ సి ఎస్) , వ్యయ సునిశిత పాకెట్ (ఈ ఎస్ పి) ( కామారెడ్డి పట్టణ ప్రాంతంలోని కొంత భాగం)ల గుర్తింపు నిమిత్తం ఏర్పాటు చేసిన ఎన్నికల విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో కమిటీ సభ్యులను ఉద్దేశించి మాట్లా డుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించుటకు గత ఎన్నికలలో జరిగిన అనుభవాలను మననం చేసుకొని వాటిని అధిగమించుటకు తగు ప్రణాళికలు రూపొందించాలన్నారు. సమాన ప్రక్రియ పద్ధతి (స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్)న గత ఎన్నికల ల్లో నియోజకవర్గంలో విచ్చలవిడిగా ధన వ్యయం చేసిన వివరాలను సెక్టార్ వారీగా సమగ్ర నివేదిక అందించాలన్నారు. ఈఎస్‌పిని గుర్తించుటకు నగదు, మద్యం, ఫిర్యాదులు ప్రామాణికమన్నారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలలో జిల్లాలో 6 కోట్ల 65 లక్షల నగదు, మద్యం, మత్తు పదార్థాలు స్వాధీనపరచుకోగా అందులో కామారెడ్డి నియోజకవర్గంలో 4 కోట్ల 42 లక్షలు



ఉన్నాయని అన్నారు. అదేవిధంగా సివిజిల్ యాప్ ద్వారా 157 కేసులు నమోదు కాగా అందులో కామారెడ్డి నియోజక వర్గానికి సంబంధించి 39 కేసులున్నాయని అన్నారు. ఈ సందర్భంగా స్వాధీనం చేసుకున్న డబ్బు,మద్యం కేసులు నమోదు చేసిన వివరాలు,మాదక ద్రవ్యాల నిరోధక క్రింద నమోదు చేసిన కేసుల వివరాలు,తరచుగా నేరాలకు పాల్పడే వారి వివరాలు అందించాలన్నారు.అదేవిధంగా గత ఎన్నికలల్లో నేరాలకు పాల్పడి రిజిస్టర్ చేసిన కేసుల వివరాలు, కుల, మత సంఘర్షణలు తదితర సంబంధించిన కేసుల వివరాలు, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వివరాలు అందజేయవలసినదిగా కోరారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నరసింహ రెడ్డి, ఆర్.డి.ఓ. శ్రీనివాస్ రెడ్డి, లీడ్ బ్యాంక్ మేనేజర్ సుధీర్ భార్గవ్, ఇంచార్జి ఆబ్కారీ అధికారి సుందల్ సింగ్, ఆర్టీసీ డిపో మేనేజర్ ఇందిరా, ఎన్నికల పర్యవేక్షకుల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
31-12-2023


# అమరుల స్ఫూర్తితో నూతన విద్యావిధానం వ్యతిరేకంగా పోరాడుదాం

**ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు.**

**ఎస్ఎఫ్ఐ జెండా ఆవిష్కరణ చేసిన ఖమ్మం జిల్లా ప్రథమ కార్యదర్శి ఎం.సుబ్బారావు**

టైమ్స్ ఆఫ్ వార్త – ఖమ్మం



భారత దేశ విద్యార్థి ఉద్యమంలో అనేక విద్యార్థి ఉద్యమాలు నడిపిన ఎస్ఎఫ్ఐ, విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం ఖమ్మంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎస్ఆర్ బిజిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ ,పి.జి. కళాశాల ముందు నూతనంగా నిర్మించిన గద్దెను ఆవిష్కరణ చేసి, ఎస్ఎఫ్ఐ లక్ష్యాలు అయిన " స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం" జెండాను ఆవిష్కరించారు. అంతకు ముందు జాతీయోద్యమ వీరుడు భగత్ సింగ్ చిత్రపటానికి పూలదండతో జోహర్లు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి.ప్రవీణ్ అధ్యక్షత జరిగిన సభలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు మాట్లడుతూ దేశంలో 1936 లోనే బ్రిటిషు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా విద్యార్థులను స్వాతంత్ర్య ఉద్యమంలో నిలిపిన స్ఫూర్తితో భగత్ సింగ్ ఆశయాలు సాధనకు పోరాడి ,స్వాతంత్ర్యం సాధించిన తర్వాత నాటి కాంగ్రెస్ విద్యారంగంను విస్మరించిందన్నారు. దేశంలో అసమానతలు పెంచిన సందర్భంగా " అందరికి విద్య–అందరికీ ఉపాధి" కల్పించాలని అసలైన స్వాతంత్ర్య ఫలాలు అంద రికీ అందలాలని 1970 డిసెంబర్ 29–31 వరకు మొదటి మహాసభలు కేరళ రాష్ట్రం త్రివేండంలో జరుపుకోని ఈ దేశంలో ఆవిర్భావం చెందిందని అన్నారు. నాటి నుండి నేటి వరకు రాజ్యాంగ రక్షణ, విద్యారంగంలో సమాన విద్యావకాశాలు, అందరికీ చదువు, చదువుకున్న వారికి ఉపాధి కల్పించాలని అనేక పోరాటాలు నడిపిందన్నారు. ఎమర్జెన్సీ వ్యతిరేకంగా పోరాడింది, దేశంలో విద్యార్థి హక్కులు కోసం నినాదించింది. విద్య ప్రైవేటీకరణ, వ్యాపారీకరణ, కేంద్రీకరణ, కషాయికరణ వ్యతిరేకంగా నిఖరమైన విద్యార్థి ఉద్యమాలు కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు నడుపుతుందని అన్నారు. నేడు దేశాని పాలిస్తున్న బిజెపి తన మాతృసంస్థ ఆరెస్సెస్ ఎజెండా విద్యారంగంలో అమలు చేయాలని కుట్రలు చేస్తుందని,విద్యారంగంలో సిలబస్ మార్పులు, జాతీయోద్యమ వీరుల చరిత్ర పాఠ్యాంశాల్లో నుండి తీసివేయడం చేస్తుందన్నారు. చదువులలో మూఢ విశ్వాసాలు నింపి విద్య రంగంను విద్వేషాలు రెచ్చగోడుతుందని బిజెపి విధానాలుపై పోరాడలన్నారు. నూతన విద్యావిధానం పేరుతో ప్రభుత్వ విద్యారంగంలో కార్పొరేట్ శక్తులను, వీదేశీ యూనివర్శిటీలను తీసుకుని వచ్చి దేశ విద్యారంగాన్ని ధ్వంసం చేయాలని చూస్తుందని అన్నారు. యూనివర్శిటీ లలో ప్రజాస్వామ్య హక్కులు లేకుండా చేస్తున్నారు, రాజ్యాంగ హక్కులు హరిస్తూ రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా విద్య విధానం మార్పులు చేశారని అన్నారు. బిజెపికి వ్యతిరేకంగా పోరాడటమే విద్యార్థుల ముందున్న అసలైన కర్తవ్యం అని ఆయన తెలిపారు. జెండావిష్కరణ చేసిన ఖమ్మం జిల్లా మొట్టమొదటి ఎస్ఎఫ్ఐ కార్యదర్శి ఎం. సుబ్బారావు మాట్లడుతూ దేశంలో, రాష్ట్రంలో అనేక విద్యార్థి ఉద్యమాలు నడిపిన ఘనమైన చరిత్ర ఎస్ఎఫ్ఐ కి ఉందన్నారు. ఈ జిల్లాలో సంక్షేమ విద్యార్థుల తరుపున, ప్రైవేటు విద్యావిధానం వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు ఎస్ఎఫ్ఐ నడిపిందని గుర్తు చేశారు. ఎంతోమంది భాధ్యత యుతమైన వ్యక్తులకు తయారు చేసిందని ఆయన అన్నారు. ఎస్ఎఫ్ఐ పూర్వ జిల్లా కార్యదర్శి సి.హెచ్.రమేష్ మాట్లాడుతూ అనేక సమస్యలు పరిష్కారం కోసం పోరాడిన ఎస్ఎఫ్ఐ ఈ జిల్లాలో సైకిల్ యాత్రలు, ఉపాధి కోసం, ఫీజు రీయంబర్స్ మెంట్స్ కోసం ఉద్యమించిందని అన్నారు. ఈ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు పర్వీన్ జిల్లా ఉపాధ్యక్షులు రాజు సహాయ కార్యదర్శులు ప్రేమ్ కుమార్ వీరేందర్ జిల్లా కమిటీ సభ్యులు సంగీత, రాగిణి, నవ్య, పూజిత, నవ్య, షరీఫా, సుమలత, ప్రవళిక ,భువనేశ్వరి,గంగోత్రి తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వేడుకలపై పోలీసుల సూచనలు..



### మద్యం సేవించి హంగామా సృష్టించే వారిపై చర్యలు తప్పవు...

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని బోధన్ ఏసీపీ కిరణ్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బోధన్ డివిజన్ పరిధిలోని అన్ని మండలాలలో, పట్టణంలో ప్రత్యేక పోలీస్ పికెటింగులను,పెట్రోలింగ్ లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నూతన సంవత్సర వేడుకలు రాత్రి ఒంటి గంట లోపే జరుపుకోవాలన్నారు. మద్యం ప్రియులు మద్యం సేవించి రహదారులపై తిరగవద్దని సూచించారు. సంక్రాతి పండగను పురస్కరించుకొని కొన్ని మండలాలలో,గ్రామాలలో గతంలో కోడి పందేలు నిర్వహించిన్నట్లు సమాచారం ఉందన్నారు. అలాంటివి మానుకోవాలని సూచించారు. ప్రస్తుతం సంక్రాంతి పండగ సమీపిస్తున్న తరుణంలో కోడి పందేలు ఆడుతున్న, నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సందర్భంగా ప్రజలకు నూతన సంవత్సర, సంక్రాంతి పండగ శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజాపాలనలో అర్హులు దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**

టైమ్స్ ఆఫ్ వార్త – మధిర



ప్రజాపాలన కార్యక్రమంలో చేపడుతున్న సభలలో అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం మధిర పట్టణంలోని 6వ వార్డు మడుపల్లి గ్రంధాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, ప్రజలకు ప్రజాపాలన కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల వద్దకే పాలనను తేవాలని సదుద్దేశంతో ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 217 గ్రామ పంచాయతీలు, వార్డుల్లో ప్రజాపాలన సభలు నిర్వహించి, 60 వేలకు పైగా దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. అర్హులైన లబ్ధిదారులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని, దరఖాస్తుదారులు ముందస్తుగానే తమ దరఖాస్తును నింపి దరఖాస్తుల స్వీకరణ కౌంటర్లలో అందించాలన్నారు.
ఈ నెల 28వ తేదీ నుండి జనవరి 6, 2024 వరకు పని దినములలో ప్రతి రోజు ఉదయం 8 గంll ల నుండి మధ్యాహ్నం 12 గం.ల వరకు, మధ్యాహ్నం 2 గంll ల నుండి సాయంత్రం 6 గంll ల వరకు ప్రజాపాలన సభలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. దరఖాస్తు ఫారముతో పాటు ఆధార్, రేషన్ కార్డుల జిరాక్స్ ప్రతులు జతపరచాలని, దరఖాస్తుదారునికి తప్పనిసరిగా రశీదు అందించడం జరుగుతుందని తెలిపారు. రశీదును జాగ్రత్తగా భద్రపరచాలని ఆయన అన్నారు. ఆధార్ లో సవరణల అవసరం లేదని, తమ వద్ద ఉన్న ఆధార్ జిరాక్స్ మాత్రమే జతపర్చాలన్నారు. కుటుంబానికి ఒక దరఖాస్తు చాలని, కుటుంబ సభ్యులు ఏ పథక లబ్ధి కావాలో అది పూరించాలని ఆయన తెలిపారు. పెన్షన్ వస్తున్న వారు మళ్ళీ నింపడానికి అవసరం లేదని, ప్రభుత్వం పెన్షన్ పెంచినప్పుడు ఆటోమేటిక్ గా మీకు లబ్ది చేకూరుతుందని ఆయన అన్నారు. అర్హత ఉండి, పెన్షన్ రానివారు, చేయూత పథకం క్రింద అప్లై చేయాలని ఆయన అన్నారు. ఇంటి స్థలం ఉన్న, లేని వారు ఇందిరమ్మ ఇంటి కోసం అప్లై చేయాలని ఆయన తెలిపారు. రైతు భరోసాలో సాదాబైనామా లో భూమి ఉన్నవారు సర్వే నెంబర్, రెవిన్యూ శివారు, విస్తీర్ణం పొందుపర్చాలన్నారు. ప్రజాపాలన సభల వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ లో సందేహాలు నివృత్తి కొరకు సహాయం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక లత, మునిసిపల్ కమీషనర్ రమాదేవి, వార్డ్ కౌన్సిలర్ వరలక్ష్మి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల కోసం బస్సులు నడపాలని కోరుతూ ఏబీవీపీ రాస్తారోకో, ధర్నా..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ బాన్సువాడ శాఖ ఆధ్వర్యంలో బాన్సువాడ బస్టాండ్ వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్ఎఫ్డీ కన్వీనర్ గూడెం శ్రీకాంత్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో మహాలక్ష్మి పథకం వచ్చి ఈ రాష్ట్ర ప్రభుత్వం బస్సులను తగ్గించి బస్సులు నడుపుతున్నట్టు ప్రజలకు విద్యార్థులకు నమ్మించాలని ప్రయత్నం చేస్తుంది దీని కారణంగా విద్యార్థిని విద్యార్థులు సరైన సమయానికి పాఠశాలలు కళాశాలలకు చేరుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారు. రెండు రోజుల క్రిందట తెలంగాణ యూనివర్సిటీ పరిధిలో జరుగుతున్నటువంటి ఎగ్జామ్స్ లో భాగంగా బాన్సువాడ లోని ఒక ఎగ్జామ్స్ సెంటర్ కు విద్యార్థులు చేరుకోలేకపోవడం తో 20 మంది విద్యార్థులు పరీక్షలు రాయక తమ యొక్క జీవితాలను ఆర్టీసీ బలిగోన్నదని ఆవేదన చెందుతున్నారు.ఈ సమస్యలకు పరిష్కారంగా ప్రొద్దున 8 నుంచి 9 వరకు సాయంత్రం 4 నుంచి 5 వరకు విద్యార్థులకు అనుకూలంగా బస్సులు నడపాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించడం జరిగింది. డిపో మేనేజర్ ఇందిరా సరైన సమయంలో బస్సులను నడుపుతామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. లేనిపక్షంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు బాన్సువాడ డిపో మేనేజర్ ఛాంబర్ ముట్టడిస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి హనుతేజ్. జోనల్ ఇంచార్జ్ జేశ్వంత్, ఆనంద్, అరవింద్ , నాగేష్, అభిషేక్, సిద్దు, అభితెజ్,అజయ్,అరవింద్,అనిల్ తోపాటు ఏబీవీపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు, పాల్గొన్నారు.

## అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి





ప్రజా పాలన కార్యక్రమం కింద అభ్యాసం గ్యారెంటీ పథకాల కోసం అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక కోరారు. శనివారం జిల్లా కేంద్రం మున్సిపల్ పరిధిలోని 15వ వార్డు ఆర్టీసీ కాలనీ వద్ద కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమం కొరకు అభయహస్తం గ్యారెంటీ ల కోసం స్వీకరిస్తున్న దరఖాస్తుల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి పరిశీలించారు. హెల్ప్ డెస్క్ ఇతర కౌంటర్లుకు సిబ్బందికి కేటాయించిన విధులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఆర్థిక ప్రగతి పెంచేందుకు పథకాలు అమలు చేయాలని గొప్ప ఉద్దేశంతో దరఖాస్తులు కోరుతున్నదన్నారు. దరఖాస్తులను అధికారులే ఉచితంగా అందజేస్తారని ఎట్టి పరిస్థితుల్లోనూ జిరాక్స్ తీయరాదన్నారు. రేషన్ కార్డు ఆధార్ జిరాక్సతోపాటు దరఖాస్తు అందించాలన్నారు. రేషన్ కార్డు లేకపోయినా ఆధార్ జిరాక్స్ తో దరఖాస్తును అందించవచ్చునని తప్పనిసరిగా స్వీకరిస్తామన్నారు. దరఖాస్తులో తప్పులులేకుండా నింపేందుకు సిబ్బందిని కూడా నియమించామన్నారు. జనవరి ఆరో తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఉంటుందని ప్రజలు తొందరపడకూడదన్నారు. దరఖాస్తులు అందనివారు అధికారులను సంప్రదించి దరఖాస్తును ఉచితంగానే పొందవచ్చునన్నారు. అనంతరం కలెక్టర్ లబ్ధిదారుల నుండి పూర్తి చేసిన దరఖాస్తులను స్వీకరించి రసీదును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ అలివేలు డిఆర్డిఏ పిడి సన్యాసయ్య మున్సిపల్ కమిషనర్ ఉపేందర్ వ్యవసాయ అధికారి తిరుపతి రెడ్డి ఆర్ ఐ కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు...

టైమ్స్ ఆఫ్ వార్త–బోధన్



బోధన్ పట్టణంలోని 18వ వార్డు శ్రీనివాస్ నగర్ కాలనీలోని శ్రీలక్ష్మీ గోదా సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులు తూము పద్మావతిశరత్ రెడ్డి లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం సందర్భంగా వెంకటేశ్వర ఆలయంలో స్వామి వారికి కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ దంపతులకు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రమోద్, రాములు, చంద్రయ్య, ఆలయ కమిటీ ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

## అయోధ్య రామయ్య సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసిన దీవెన అక్షింతలు గ్రామ గ్రామాన వితరణ..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:





బాన్సువాడ పట్టణం రామమందిరం లో శని వారం మండల పరిధి లోని వివిధ గ్రామాల వారికి అయోధ్య తీర్థయాత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో అయోధ్య దీవెన అక్షింతల వితరణ కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా కొన్నపూర్ గ్రామ హిందూవాహి ని సభ్యులు అయోధ్య అక్షతలు అందుకున్నారు .దేశంలోని ప్రతి హిందూవు ఇంటికి అయోధ్య రాముల వారివి అక్షతలు ఆశ్వీరదాలు ఉండాలనే సంకల్పం తో ఈ అక్షతలు చేరే విధంగా చూస్తున్నట్లు హిందూ వాహిని ధర్మం కొరుకు పనిచేస్తుంది అని హిందూహహిని అయోధ్య తీర్థయాత్ర ట్రస్ట్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ అయోధ్య తీర్థ యాత్ర ట్రస్ట్ ప్రతినిధులు, హిందూ బంధువులు, యువకులు, భక్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ను త్వరితగతిన పూర్తి చేయాలి

**పౌర సరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త – కామారెడ్డి ప్రతినిధి



సిఎంఆర్ ను త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర పౌర సరపరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం నుంచి ఎన్ఐసి భవనం నుంచి వీడియో కాన్ఫరెన్స్లో కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా పౌరసరఫరాల అధికారులతో మాట్లాడారు. ఖరీఫ్ 2023–24 ధాన్యాన్ని మిల్లింగ్ చేసి సిఎంఆర్ అందజేయాలని సూచించారు. కామారెడ్డి జిల్లాలో గత యాసంగి లో పండించిన 2,18,193 మెట్రిక్ టన్నులు పెండింగ్లో ఉందని, ధాన్యాన్ని తక్షణమే మిల్లింగ్ పూర్తి చేసి సీఎంఆర్ కు అందజేస్తామని తెలిపారు. బాయల్డ్ రైస్ 1,15,828 మెట్రిక్ టన్నులు పెండింగ్లో ఉందని, త్వరగా మిల్లింగ్ చేయిస్తామని చెప్పారు. లక్ష్యానికి అనుగుణంగా మిల్లింగ్ చేయని రైస్ మిల్ యజమానులపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ దేవేంద్ర సింగ్ చాహన్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్ర మోహన్, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ అభిషేక్ సింగ్, జిల్లా సహాయ పౌరసరఫరాల శాఖ అధికారి నిత్యానంద్ పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
31-12-2023
4

# ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ మహోత్సవం




## కాంగ్రెస్ పార్టీ నాయకులు,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండలంలోని నెహ్రూ నగర్ గ్రామములో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజాపాలన అభయ హస్తం 6గ్యారెంటీ ల దరఖాస్తు స్వీకారణ కార్యక్రమం లో నియోజకవర్గం ఇంచార్జి ఏనుగు రవీందర్ రెడ్డి సూచనలు సలహా మేరకు ప్రజా పాలనా కార్యక్రమం లో పాల్గొన్న రాష్ట్ర మాజీ ఎంపీటీసీ ల ఫోరమ్ అధ్యక్షులు యలమంచిలి శ్రీనివాస్ రావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు సామాన్య ప్రజలకు అందేలా ఉండాలని అధికారులుకు విజ్ఞప్తి చేస్తూ, ఈ పథకాలే కాకుండా రాబోయే రోజుల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలు రేవంత్ రెడ్డి చేపడతారని వీటిని ప్రజలు సద్వినియోగం చేసువాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేష్ బాబా కులకర్ణి ,డీసీసీ ఉపాధ్యక్షులు గంగప్రసాద్ , మండల ఉపాధ్యక్షులు రెడ్డి రాంబాబు , మాజీ డీసీసీబీ డైరెక్టర్ కోనేరు సురేష్ బాబు ,సిద్ధపూర్ సర్పంచ్ దశరత్ ,మాజీ ఎంపీపీ బాధ్యనాయక్ ,సాయిబాబు, నెక్కంటి రాజు వీర కుమార్, వాసు అడ్వకేట్ బానోత్ రమేష్ , చందా దత్తు ,సొసైటీ డైరెక్టర్ గంగప్ప, మాజి మండల బీసీ సెల్ అధ్యక్షులు నారాగౌడ్ , తదితరులు పాల్గొన్నారు.

### బరంగ్ ఏడికి గ్రామంలో.....

బీర్కూరు మండలం బరంగేడి గ్రామంలో బాన్సువాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఏనుగు రవీందర్ రెడ్డి సూచనల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో నిజామాబాద్ ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి బీర్కూర్ బసవరాజ్ పటేల్, ఎమ్మార్వో జనార్ధన్, ఎంపీడీవో భాను ప్రసాద్, స్పెషల్ ఆఫీసర్, అధికారులు, దామరంచ సొసైటీ ప్రెసిడెంట్ కమలాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయిని శంకర్, నాయకులు సత్య కిరణ్, బ్రహ్మయ్య, కాంత్ రెడ్డి, పిరయ్య, దేశాయ్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.





### ఇబ్రహీంపేట్ గ్రామంలో....

బాన్సువాడ గ్రామీణ మండలం ఇబ్రహీంపేట గ్రామంలో ప్రజా పాలనలో పాల్గొన్న ఇబ్రహీంపేట గ్రామ సర్పంచ్ తోపాటు మండల ప్రెసిడెంట్ మంత్రి గణేష్, మాజీ సొసైటీ అధ్యక్షుడు నారాయణ రెడ్డి, ఆత్మ కమిటీ డైరెక్టర్ సాయిలు యాదవ్, గజ్జల రమేష్, ఉప సర్పంచ్ సాయిలు, కే. రాజిరెడ్డి, గ్రామ ప్రజలు, నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు

## అర్హులైన కుటుంబాలు దరఖాస్తు చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



టైమ్స్ ఆఫ్ వార్త - కామారెడ్డి ప్రతినిధి

ప్రజా పాలనలో ప్రభుత్వం అందిస్తున్న అభయహస్తం, ఆరు గ్యారంటీలు అర్హత గల ప్రతి కుటుంబం దరఖాస్తు చేసుకోనేలా చూడాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శనివారం కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని దేవునిపల్లి, లింగాపూర్, తాడ్వాయి మండలం కృష్ణాజివాడి గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలనలో దరఖాస్తు స్వీకరణ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుటుంబ సభ్యులు ఎవరైనా ఆధార్, రేషన్ కార్డు చూపించి , దరఖాస్తు ఫారం తీసుకొని నింపి ఇవ్వాలని తెలిపారు. ఎంపీడీవోలు గ్రామ పంచాయతీల వారీగా దరఖాస్తు ఫారాలు అందజేయాలని చెప్పారు. దరఖాస్తు చేసుకునేందుకు వచ్చే ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను సూచించారు. అర్హత గల ప్రతి కుటుంబం దరఖాస్తు చూసుకునేలా చూడాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మూడోవ రోజు 58,330 దరఖాస్తులు

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గ్రామసభల్లో మూడోవ రోజు 58,330 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం గ్రామపంచాయితీ స్థాయిలో 83 గ్రామ సభలు మున్సిపాలిటీ స్థాయిలో 9 గ్రామ సభలు నిర్వహించడం జరిగిందన్నారు.

## మెచ్చినోళ్లకే లీవ్ .. లేదంటే లెవ్..

### బాన్సువాడ ఆర్టీసీ అసిస్టెంట్ డిపో మేనేజర్ తీరుపై సర్వత్ర కార్మికుల ఆగ్రహం..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ ఆర్టీసీ డిపో లో విధులు నిర్వహిస్తున్న అసిస్టెంట్ మేనేజర్ బన్సీలాల్ సిబ్బంది ని లీవ్ లు ఇవ్వకుండా వేధింపులకు గురి చేస్తున్నట్లు కార్మికులు బాహాటంగా ఆరోపిస్తున్నారు. కండక్టర్ లు స్పేర్ లో ఉన్న, కావాలని లీవ్ ఇవ్వకుండా, స్పేంలో ఉన్న కండక్టర్ ను ఖచ్చితంగా డిపో కు వచ్చివెళ్లాలని, లేదంటే ఆబ్సెంట్ వేస్తామని బెదిరిస్తున్నట్లు ఆరోపించారు. వారికినచ్చిన వాళ్ళకి ఓడి లో డ్యూటీ లు చేపిస్తున్నారుఅని, ఆన్లైన్ లో లివ్ అప్లై చేసిన కనీసం వాటిని రెండు మూడు రోజులు గడిచిన కనీసం చూడటం లేదు,ఆరోగ్యం బాగాలేక నిజామాబాదు డిస్పెన్సరీ నుంచి సిక్ చేసిన వాటిని సిక్ లీవ్ లు వెయకుండా ఎక్కడ లేని విధంగా ఆబ్సెంట్ లు వేసి జీతం లో కోతలు కోతలు విదిస్తున్నారు అని ఆరోపిస్తున్నారు.తనకు నచ్చిన ఓకే వ్యక్తి ని హ్యాండీకాప్ బస్ పాస్ లు ఇచ్చే డ్యూటీ చేపిస్తూ ఇతరులను బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.అదేం అని అడిగినవారిపై కక్ష సాధిస్తు, డ్రైవర్ లను డి.డి.ల పేరుతో ఆరోగ్యం బాలేదని చెప్పిన వినకుండా డ్యూటీ చెయ్యాలని,లేదంటే పర్మినెంట్ డ్యూటీ లు తీసివేస్తా అని బెదిరి స్తున్నారు అని ఆరోపణలు విని పిస్తున్నాయి. వరంగల్ డ్యూటీ,నైట్ డ్యూటీ చేసిన డ్రైవర్ లకు కనీసం 2 గంటల రెస్ట్ ఉండకున్న వాళ్ళని సహితం డి.డి.చెయ్యాలని ఒత్తిడి తెస్తున్నారు అని కార్మికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నదా అధికారులు ఈ విషయమై సమగ్ర స్థాయిలో విచారణ చేపట్టి అధికారులతో, కార్మి కులతో మాట్లాడి సమస్య పరిష్కరించేందుకు కృషి చేయాలని కార్మిక సంఘాల నాయకులు కోరుతున్నారు.

## తప్పిపోయిన యువకుడు మందు తాగి ఆత్మహత్య

టైమ్స్ ఆఫ్ వార్త - నిజాంపేట/మెదక్



మెదక్ జిల్లా నిజాంపేట మండలం చల్మెడ గ్రామానికి చెందిన తుమ్మల రాకేష్, తండ్రి కిషన్ వయస్సు 23, కల్వకుంట్ల శివారులో భీరు సీసాలో గడ్డి మందు కలుపుకొని తాగి ఆత్మహత్య చేసుకున్నాడు.రాకేష్ రెండు రోజుల క్రిందట నిజాంపేట పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదైంది.అతని కోసం వెతుకు తుండగా శనివారం ఉదయం కల్వకుంట గ్రామ శివారులో శవమై కనిపించాడు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం యువకుని కుటుబం అప్పుల భాదలు భారమై చదువుకున్న ఉపాధి లేకపోవడంతో మనస్తాపం చెంది ఆత్మహత్య చేసుకున్నటు కుటుంబ సభ్యులు తెలిపారు. వీరి కుటుంబాని ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబ సభ్యులు తెలిపారు. నిజాంపేట ఎస్ ఐ శ్రీనివాస్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ద్విచక్ర వాహనాన్ని డీ కొట్టిన కారు ఇద్దరికి గాయాలు



టైమ్స్ ఆఫ్ వార్త - రామయంపేట/మెదక్

మెదక్ జిల్లా 44 వ జాతీయ రహదారిపై కామారెడ్డి మెదక్ సరి హద్దుల మధ్య రోడ్డు ప్రమాదం శనివారం జరిగింది. ద్విచక్ర వాహనాన్ని వెనుక భాగం నుండి కారు డీ కొట్టడంతో మును గోడు కు చెందిన తిరుపతి హరితా దంపతులు కు గాయాల య్యాయి. ఈ ప్రమాదంలో దంపతు లిద్దరికి గాయాలు కాగా, వారిని రామాయం పేట ప్రభుత్వ ఆసుపత్రికి 108 తరలించి చికిత్స అందిస్తున్నారు.

## నూతన సంవత్సర వేడుకల్లో అతివద్దు

### జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ సూచన

**రాజమహేంద్రవరం,డిసెంబర్30 :** నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్స వాల మధ్య జరుపుకోవాలని, అయితే ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా కొన్ని షరతులను విధిస్తున్నట్లు జిల్లా ఎస్పి పి.జగదీష్ ఓ ప్రకటనలో వెల్లడిం చారు. ముందుగా జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. 31వ తేదీ రాత్రి ప్రతీ సెంటర్లోనూ పోలీ సు బృందాలు తనిఖీలు నిర్వహిస్తాయని చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవ్వరైనా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## రైస్ మిల్లర్లు తమ లక్ష్యాలను పూర్తి చేయాలి

### జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో శనివారం రైస్ మిల్ యజమానులతో సమీక్ష నిర్వహించారు. జనవరి 7 వరకు తమ లక్ష్యాలను పూర్తి చేయని రైస్ మిల్లు యజమానులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల మేనేజర్ అభిషేక్ సింగ్, జిల్లా సహాయ పౌరసరఫరాల అధికారి నిత్యానంద్, రైస్ మిల్లు యజమానులు పాల్గొన్నారు.

## శిక్షణ ముగిసిన మహిళలకు సర్టిఫికెట్ల అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త - సదాశివనగర్

అక్షయ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో టైలరింగ్ శిక్షణ ముగిసిన మహిళలకు శనివారం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలో 8వ వార్డ్ మెంబెర్ మోసర్ల శ్రీకాంత్ రెడ్డి సర్టిఫికెట్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో అక్షయ ఇన్స్టిట్యూట్ సేవలు వెలకట్టలేనివి అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోకి వెళ్లి మహిళలకు శిక్షణ ఇస్తున్న సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ భూపాల్ ని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాకల్టీ అక్ష రేణుక, సరస్వతి, సౌందర్య, ఏ ఎన్ ఎం స్వరూప, సెకండ్ ఏ ఎన్ ఎం గంగామణి, ఆశ వర్కర్లు సునీత, అరుణ, పద్మలత, ప్రవళిక, గౌతమి, అంజలి లతో పాటు కళ్యాణి పాల్గొన్నారు.

## ప్రజాపాలనకు భారీగా దరఖాస్తులు



టైమ్స్ ఆఫ్ వార్త - మెండోరా

చాకిరియల్. కోడి చర్ల సావేల్ బుస్సాపూర్ గ్రామాల్లో జరిగిన ప్రజా పాలన సభలకు గ్రామల సిబ్బంది సర్పంచులు సెక్రెటరీలు వివిధ శాఖల సిబ్బంది పాల్గొని దరఖాస్తులు సరిగా నింపేలా తగిన ఏర్పాట్లు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధికారులు ఎంపీడీవో శ్రీనివాస్ మండల్ రెవెన్యూ అధికారి సంతోష్ పోలీస్ ఎస్సై శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు..

## ప్రజలు ప్రశాంతంగా దరఖాస్తులు చేసుకోవాలి

### జిరాక్స్ దరఖాస్తు ఫారాలను కూడా తీసుకుంటారు...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని 13,14,15,16,17,18 వార్డులలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అభయహస్తం కేంద్రాలను బోధన్ ఆర్డీవో రాజాగౌడ్ తో కలిసి మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మావతి శనివారం పరిశీలించారు.కేంద్రాలలో ప్రజలకు ఏర్పాటు చేసిన సౌకర్యాల గురించి సిబ్బందిని అడిగి తెలుకున్నారు.ఆరు గ్యారంటీ పథకాలకు దర ఖాస్తు చేసుకు నేందుకు వచ్చిన ప్రజల పట్ల అధికారులు మర్యాదతో ప్రరవర్తించాలని చైర్ పర్సన్ పద్మావతి సూచించారు. దరఖాస్తుదారుల సందేహాలను నివృత్తి చేశారు.సందేహాలు ఏమైనా ఉంటే స్థానిక కౌన్సిలర్లను అధికారులను సంప్రదించాలని సూచించారు.రేషన్ కార్డు లేనివారు తెల్ల కాగితంపై దరఖాస్తు రాసి కౌంటర్ల వద్ద ఇవ్వాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా అందిస్తున్న ఆరు గ్యారంటీ పథకాలకు ప్రజలు దరఖాస్తు చేసు కోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఖమర్ అహ్మద్,డీఈ శివనందం, మేనేజర్ నరేందర్,కౌన్సిలర్లు శరత్ రెడ్డి,గంగారం,నవీద్,హనుమంత్ రావు తదితరులు ఉన్నారు.

## ఈపీఎఫ్ పెన్షన్ దారులకు తొమ్మిది వేల రూపాయలు అందించాలని

### 15%తో కూడిన పి.ఆర్.సి ని అమలు చేయాలి...



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

రిటైర్డ్ పెన్షన్ దారులకు రాష్ట్ర ప్రభుత్వం 15%తో కూడిన పి. ఆర్. సి ని తక్షణమే అమలు చేయాలని తెలంగాణ ఆల్ వెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పింఛన్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు వజ్జా వెంకట్రావు డిమాండ్ చేశారు. శనివారం బోధన్ పట్టణంలోని గోశాలలో బోధన్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పెన్షనర్స్ డే దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పింఛన్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు వజ్రా వెంకట్రావు, బోధన్ మున్సిపల్ చైర్పర్సన్ తూము పద్మాశారత్ రెడ్డి హాజరైనారు.ఈ సందర్భంగా వజ్రా వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్ర ఈపీఎఫ్ పెన్షన్ దారులకు సుప్రీంకోర్టు తీర్పు మేరకు 9000 రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం అందించాలని అన్నారు. బకాయి ఉన్న మూడు డీఏలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మా మాట్లాడుతూ పెన్షన్ దారుల సమస్యల పరిష్కరించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. పెన్షన్ దారులు ఎలాంటి ఇబ్బందులకు గురికా వద్దని సూచించారు. అనంతరం టెన్షన్ దారుల అసోసియేషన్ ప్రతినిధులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ కోఆర్డినేటర్ పద్మాసింగ్, ప్రధాన కార్యదర్శి అద్దంకి హుస్సేన్, నర్సింగ్ రావు, జ్ఞానేశ్వర్, సత్యానంద్,కోటేశ్వరరావు, లింగయ్య, గంగారం, రాజలింగం, మేరీ, భారతి, ప్రకాశం,నరసింహ స్వామి, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు..

TIMES OF VARTHA (31-12-23)ff_times of varha main (13-2).qxd 12/31/2023 6:08 AM Page 5



# విద్యారంగంలో స్వేచ్ఛ

**ప్రశ్నించే తత్వంపై ఉక్కుపాదం మోపుతున్న**

**పాలకవర్గాలపై ఉద్యమించాలి**

**ప్రముఖ న్యాయవాది, మానవ హక్కుల వేదిక**

**రాష్ట్ర నాయకుడు గొర్రెపాటి మాధవరావు**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

విద్యారంగంలో స్వేచ్ఛ, ప్రశ్నించే తత్వంపై ఉక్కు పాదం మోపుతున్న పాలకవర్గంపై విద్యార్థులు ఉద్యమించాలని ప్రముఖ న్యాయవాది, మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకుడు గొర్రెపాటి మాధవరావు పిలుపునిచ్చారు.ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నీలం రామచంద్రయ్య భవన్ కోటగల్లిలో పి.డి.ఎస్.యూ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణా తరగతులను ఏర్పాటు చేశారు. ఈ రాజకీయ శిక్షణ తరగతుల సందర్భంగా ముఖ్య వక్తగా హాజరైన ప్రముఖ న్యాయవాది, మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు గొర్రెపాటి మాధవరావు హాజరై మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక విద్యారంగంలో అనేక సంస్కరణలు, మార్పులు తీసుకొచ్చిందని,2020 నూతన జాతీయ విద్యా విధానం ద్వారా యూనివర్సిటీల స్వేచ్ఛను దెబ్బతీయటం,విద్యారంగంలో స్వేచ్ఛ,ప్రశ్నించే తత్వం పై ఉక్కు పాదం మోపడంతో పాటు భారతీయ సంస్కృతి పేరుతో విద్యలో మత జోక్యాన్ని పెంచి విద్యా లక్ష్యాలను దెబ్బతీస్తుందని అన్నారు.దేశీయ ప్రయోజనాలను పెంచే విద్యా బదులు, అసమానతలకు,మూఢనమ్మకాల అశాస్త్రీయ భావజాలాన్ని పెంచే విద్యను ముందుకు తేవడంపై వారు అభ్యంతరం వ్యక్తం చేశారు.విద్య రంగంలో స్వేచ్ఛ, ప్రశ్నించే తత్వం పై ఉక్కు పాదం మోపుతున్న పాలకవర్గంపై విద్యార్థులు పెద్ద ఎత్తున ఉద్య మించాలని పిలుపునిచ్చారు.విద్యా ప్రైవేట్ కార్పొరేటు సంస్థల కబంధహస్తాల నుంచి బయటకు తెచ్చే బాధ్యత విద్యార్థుల పైన ఉందన్నారు. అంతేకాకుండా నరేంద్ర మోడీ రాజ్యాంగంలో పేర్కొన్న లక్ష్యాలు, హక్కులు, ప్రజాస్వామికత, లౌకికత్వాలను నిరాకరిస్తూ వస్తున్నాడని దీనినీ ప్రజాస్వామికవాదులు ఎండగట్టాలని కోరారు.అలాగే జాతీయ తెలుగు అంతర్జాతీయ పరిస్థితులను ఇష్ట జిల్లా అధ్యక్షుడు బి. భూమయ్య, గతితార్కిక భౌతిక వాదం అంశంపై కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పిట్ల సరిత వివరించారు.ఈ కార్య క్రమంలో పి.డి.ఎస్.యూ జిల్లా అధ్య క్షుడు ఆర్.గౌతమ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షుడు కార్తిక్,సహాయ కార్యదర్శి ప్రిన్స్, కోశాధి కారి దేవిక, జిల్లా నాయకులు మనోజ్, రవీందర్,నిఖిల్,అక్షయ్,వంశీ,స్వాగత్,గౌతమి,కవిత తదితరులు పాల్గొన్నారు.

# పూర్తిచేసిన డబుల్ బెడ్ రూంలు అందజేయాలి



**అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ నగరం లోని నిర్మాణాలకు పూర్తిచేసిన డబుల్ బెడ్ రూమ్లను అర్హులైన వారికి అందజేయాలని కోరుతూ నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్బాద్ సూర్యనారాయణ గుప్తా ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంత్ కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ నిజామాబాదు అర్బన్ నియోజకవర్గంలో 648 డబుల్ బెడ్ లు పూర్తియి 3 సంవత్సరాలు గడుస్తున్న వాటిని ప్రజలకు అందచేయక అవి శిథిలావస్థకు చేరుకున్నాయన్నారు. అధికారులు వెంటనే కాంట్రాక్టర్ ని పిలిచి ఎక్కడైతే రిపేర్ ఏర్పడిందో వెంటనే మరమ్మత్తులు చేయాలనీ కోరారు. ఈ మరమ్మత్తుల కోసం విడుదలైన నిధులు కోటి 25 లక్షల ద్వారా పనులు ప్రారంభించాలని కోరారు. పెద మహిళల కోసం ఎన్నికలలో ఇచ్చిన హామీని తుచ తప్పకుండ అర్హులైన ప్రతి మహిళకు ఇండ్లు అందచేస్తానని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అవాస్ యోజన ద్వారా నిధులు అందచేసిందన్నారు. కానీ నగరంలో గత ప్రభుత్వం వైఫల్యం వల్ల డబుల్ బెడ్ రూం లు అందచేయలేదని, ఇప్పుడు వెంటనే వాటిని అందచేసి పేదల పక్షంలో నిలబడాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని, వెంటనే ఉన్నత అధికారులతో మాట్లాడి అర్హులైన వారికీ అందచేద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, బట్టికర్ ఆనంద్, శివునూర్ భాస్కర్, పవన్ ముండదా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రూ. 3.90 కోట్ల చెక్కు అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఆర్మూర్ రెవిన్యూ డివిజన్ లోని భీంగల్ మండల కేంద్రంలో పేదలకు నివేశన స్థలాల కోసం సేకరించిన భూమి విషయమై భూ నిర్వాసితులైన వారికి మంజూరైన రూ. 3 కోట్ల 90 లక్షల చెక్ ను జిల్లాజడ్జి సునీత, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, ఆర్మూర్ ఆర్.డీ.ఓ వినోద్ లతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయాసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి, అదనపు జిల్లా జడ్జి ఆశాలత, సీనియర్ సివిల్ జడ్జి శ్రీకాంత్ బాబు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దేవదాసు, ఉపాధ్యక్షుడు ఆశ నారాయణ, న్యాయాసేవాధికార సంస్థ సూపరింటెండెంట్ పురుషోత్తం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ రావుస్ ఈ ఎన్ టి ఆసుపత్రి ఆధ్వర్యంలో

**పిల్లలకు ఉచితంగా కాక్లియర్ ఇంప్లాటేశన్ సర్జరీ**

**పది లక్షల విలువచేసే వైద్యాన్ని ఉచితంగా అందిస్తాం...**

**ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ రావుశ్రీ...**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం కేపిహెచ్ బి కాలనీ లోని రావుస్ ఈ ఎన్ టి హాస్పిటల్ లొ వినికిడి లేని మాటలు రాని పిల్లలకు 10 లక్షల విలువ చేసే కాక్లియర్ ఇంప్లాటేశన్ సర్జరీని కెపిహెచ్బి కాలనీలోని రావుస్ ఈఎన్ టి ఆసుపత్రి వైద్యులు ఉచితంగా సర్జరీ చేయనున్నట్లు తెలియజేశారు. దురదృష్టవశాత్తు కొంతమంది పిల్లలు పుట్టుకతోనే మూగ, చెవిటి వాళ్లుగా జన్మించడం వల్ల వారి తల్లిదండ్రులు పలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని డాక్టర్లు ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి చిన్నారులకు పది లక్షల విలువచేసే వైద్యాన్ని ఉచితంగా అందించేందుకు డాక్టర్ రావుస్ ఈ ఎన్ టి ఆస్పత్రి ముందుకు వచ్చింది. కొన్ని ప్రత్యేకమైన పథకాల ద్వారా ఉచితంగా సర్జరీ నిర్వహించనున్నట్లు డాక్టర్ రావుస్ ఈ ఎన్ టి ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ రావు శ్రీ తెలియజేశారు. మరిన్ని వివరాల కోసం సెల్ నెంబర్: 9406778899కు సంప్రదించాలని ఆమె విజ్ఞప్తి చేశారు..

## గర్భిణీకి రక్తదానం చేసిన యువకుడు



టైమ్స్ ఆఫ్ వార్త కామారెడ్డి ప్రతినిధి

కామారెడ్డి పట్టణంలోని ప్రయివేటు ఆసుపత్రిలో కామారెడ్డి మండల కేంద్రానికి చెందిన గ్రీష్మ అనే గర్భిణీకి ఏబి పాజిటివ్ రక్తం అవసరం కాగా వారి కుటుంబ సభ్యులు కామారెడ్డి జిల్లా రక్తదాతల సేవా సమితి నిర్వహకులను సంప్రదించారు. కామారెడ్డి పరిధిలోని లింగాపూర్ గ్రామానికి చెందిన బండారి భూపాల్ రెడ్డి కు సమాచారం ఇవ్వగా అయ్యప్ప దీక్ష లో ఉండి, రక్తం ఇస్తానని ముందుకు రావడం గర్వకారణం. ఒక్క ఫోన్ కాల్ తో స్పందించి వెంటనే వచ్చి రక్తదానం చేసారు. సకాలంలో స్పందించి రక్తదానం చేసిన బండారి భూపాల్ రెడ్డిని సేవా సమితి నిర్వహకులు బోనగిరి శివకుమార్, ముదాం శ్రీధర్ పటేల్ అభినందించారు.
ఈ కార్యక్రమంలో బ్లడ్ సెంటర్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నర్సయ్య యాదవ్**

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం



రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజా పాలన అభయహస్తం 6 గ్యారంటీ పథకాలను సద్వినిచేసుకోవాలని ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నర్సయ్య యాదవ్ అన్నారు. మండలంలోని ఉయ్యాలవాడ గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభ లో వారు పాల్గొని ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలు సద్వినియోగించుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సాగర్ల బుచ్చయ్య,కార్యదర్శి లింగయ్య,స్పెషల్ ఆఫీసర్ పాషా, సబ్ ఇంజనీర్ గిరి బాబు,ఉపసర్పంచ్ శనగరపు సుశీల సత్తయ్య,వార్డ్ సభ్యులు,అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర ఈసీ సభ్యునిగా లక్ష్మి నర్సయ్య



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

జాతీయ మానవ హక్కుల రాష్ట్ర ఈసీ సభ్యునిగా లక్ష్మీ నర్సయ్య గౌడ్ ను రాష్ట్ర అధ్యక్షులు బద్దిపడిగ శ్రీనివాస్ రెడ్డి నియమిస్తూ శనివారం నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన లక్ష్మీ నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ పదవి బాధ్యతలు అప్పజెప్పినందుకు రాష్ట్ర అధ్యక్షులు బద్దిపడిగ శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సంస్థలో సభ్యునిగా రాష్ట్ర అధ్యక్షునికి ఎల్లప్పుడూ సహకరిస్తానని, సంస్థ యొక్క నియమ నిబంధనలకు అనుగుణంగా పని చేస్తానని పేర్కొన్నారు. పేద ప్రజల తరపున చట్టపరమైన ప్రక్రియలతో మానవ హక్కుల ఉల్లంఘనను నిరోధించేందుకు కృషి చేస్తానని ఆయన అన్నారు...

## జనవరి 6వరకు దరఖాస్తులు చేసుకోవాలి.. ఎంపీపీ శ్రీనివాస్.

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న 5 పథకాలకు ప్రజాపాలన సదస్సులలో వచ్చేనెల 6వరకు దరఖాస్తులు చేసుకోవాలని,అర్హులైన పేదలందరూ తప్పకుండా దరఖాస్తు చేసుకోవాలని ఎడపల్లి ఎంపీపీ కొండెంగల శ్రీనివాస్ కోరారు.ఎడపల్లి మండలంలోని ఠాణాకలాన్,అంబం, ఏఆర్పీక్యాంప్, ఎడపల్లి గ్రామాల్లో మూడవ రోజు ప్రజాపాలన దరఖాస్తు స్వీకరణ కొనసాగింది.ఈ సందర్భంగా ఎంపీపీ శ్రీనివాస్, ఎంపీడీఓ గోపాలకృష్ణ, తహసీల్దార్ మోతిసింగ్,ఎంపీఓ సుభాష్ చంద్రబోస్, సర్పంచ్లు భాస్కర్ రెడ్డి, గంగప్రసాద్, ఆలేఖ్య మహేష్ గౌడ్, ఆకుల మాధవిశ్రీనివాస్,లు 5పథకాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించి దరఖాస్తు ఫారాలు అందజేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం ఐదు గ్యారెంటీ పథకాల అమలుకుహా ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని,ప్రతి ఒక్కరూ పూర్తి వివరాలతో జనవరి 6వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్య దర్శిలు, వివిధశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రామ మందిర అక్షింతల శోభాయాత్రలో పాల్గొన్న ఎంపీ అరవింద్



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ మండలంలోని పెగడాపల్లి గ్రామంలో అయోధ్య శ్రీరామ మందిర అక్షింతల శోభాయాత్ర కార్యక్రమం నిర్వహించారు. శనివారం పెగడాపల్లి గ్రామంలో నిర్వహించిన శోభాయాత్రలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పాల్గొన్నారు. అక్షింతలను తలపై పెట్టుకుని గ్రామంలో రామనామంతో శోభయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీ అరవింద్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అయోధ్య నగరిలో శ్రీ రామ మందిరం సుందరంగా నిర్మించడం హర్షదాయకమన్నారు. జనవరి 22న అఖండ భారత దేశ ప్రజల ఎన్నో ఏళ్ల కల నెరవేరబోతుందని తెలిపారు. ఇదే స్ఫూర్తితో కేంద్రంలో మూడో సారి బీజేపీ అధికారంలోకి వస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ బోధన్ నియోజకవర్గ ఇంచార్జి వడ్డీ మోహన్ రెడ్డి, సీనియర్ నాయకుడు నర్సింహా రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్, గ్రామస్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## వైభవంగా అయోధ్యలో పూజిత అక్షింతల మహా శోభాయాత్ర

**పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే**

**ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామా బాదు నగరం లోని దేవి రోడ్డు హనుమాన్ మందిరం నుంచి అయోధ్య పూజిత అక్షింతలు కార్యక్రమం నిర్వ హించారు. ఈ సంద ర్భంగా కాళషంకు పూజ కార్య క్రమం నిర్వహించి శోభ యాత్రలో పాల్గొన్న అర్బన్ శాసన సభ్యుడు ధన్పాల్ సూర్య నారాయణ ఈ సందర్భంగా మాట్లాడుతా ఎన్నో సంవత్సరాల నుంచి అయోధ్య రామ మందిరం కోసం ఎదురు చూస్తున్నామని, త్వరలోనే మనం దర్శించుకోబోతున్నాం అన్నారు. ఈ సందర్భంగా అక్షింతలు పుర విధుల్ల గుండా రేపటి నుంచి ప్రతి ఇంటికి అక్షింతలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున హిందూ బంధువులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. భారత దేశ చరిత్ర లోనే అయోధ్య మందిరం నిర్మాణం ఏర్పాటు కాబోతుందన్నారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ముఖ్య మంత్రి యోగి ఆదిత్య నాథ్, ఆర్ ఎస్ ఎస్ సార్ సంఘ చాలాక్ మోహన్ జీ భగవత్ ఆలయా పుణ్ ప్రతిష్ట కార్యక్రమం ప్రారంభం అవుతుందని మన చిరకాల వాంఛ నేరబోతుంది అన్నారు. ఈ శోభయాత్రలో పెద్ద ఎత్తున నగర ప్రజలు, హిందూ బంధువులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా మహిళా సోదరీమణులు నూత్యాలు చేశారు. ఈ కార్యక్రమం లో విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు దినేష్ ఠాకూర్, దత్రిక రమేష్, రోషన్ లాల్, పవన్ ముందర, తారక్ వేణు, వనిత సురేష్, మల్లేష్ గౌడ్, విక్రమ్ పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
31-12-2023


# నూతన సంవత్సర వేడుకలు సంతోషకర వాతావరణంలో చేసుకోవాలి

**మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు**

**- చంద్రుగొండ సబ్ ఇన్స్పెక్టర్ మాచినేని రవి**



టైమ్స్ ఆఫ్ వార్త -చంద్రుగొండ

నూతన సంవత్సరం వేడుకలు సంతోషకరమైన వాతావరణంలో జరుపుకోవాలని మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు అని చంద్రుగొండ సబ్ ఇన్స్పెక్టర్ మాచినేని రవి హెచ్చరించారు. 31 డిసెంబర్ 2023 నూతన సంవత్సర వేడుకల సందర్భంగా శనివారం ఆయన ఓ పత్రిక ప్రకటన విడుదల చేశారు. డిసెంబర్ 31 ఆదివారం రాత్రి పది గంటల నుంచి సోమవారం తెల్లవారు జామున 5 గంటల వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలతో పాటు జైలు శిక్ష తప్పదు అన్నారు. రాత్రి 10 గంటల తర్వాత ద్విచక్ర వాహనదారులు అనవసరంగా రోడ్లపైకి రావద్దని అన్నారు. పోలీస్ వారి పర్మిషన్ లేకుండా న్యూ ఇయర్ సంబంధించి ప్రత్యేక వేడుకలను నిర్వహించకూడదని, ఒకవేళ పర్మిషన్ లేకుండా ఈవెంట్ నిర్వహిస్తే సౌండ్ పొల్యూషన్, ట్రాఫిక్ అంతరాయం చేసినచో యాజమాన్యంపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడుతుందన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సెల్ ఫోన్ మాట్లాడుతూ ఎవరు డ్రైవింగ్ చేయకూడదన్నారు. నూతన సంవత్సర వేడుకలను ప్రజలందరూ సంతోషకరమైన వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.

# అర్హులైన ప్రతి కుటుంబానికి ఆరు గ్యారంటీలు

**గ్రామసభలో వచ్చిన ప్రతి దరఖాస్తును స్వీకరించాలి**

**అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ**

టైమ్స్ ఆఫ్ వార్త -చంద్రుగొండ



ప్రజాపాలన గ్రామసభల్లో వస్తున్న ప్రతి దరఖాస్తును అధికారులు స్వీకరించాలని. అశ్వారావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. శనివారం అన్నపురెడ్డిపల్లి మండల పరిధిలోని గుంపెన గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో జరుగుతున్న ప్రజాపాలన గ్రామ సభను శాసన సభ్యులు జారే ఆదినారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారివద్ద నుంచి నేరుగా దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరాలనే లక్ష్యంతో ప్రజా పాలన పేరుతో అన్ని గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేసి. ప్రజలకు సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో ముందుకెళున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన ఆరు గ్యారెంటీ పథకాల్లో ఇప్పటికే రెండు పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు గ్రామ సభల ద్వారా మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత పథకం, కొరకు లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. స్వీకరించిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుందన్నారు. గ్రామసభల్లో అలాగే మండల కార్యాలయాలకు తెచ్చి ఇచ్చే దరఖాస్తులను కూడా అధికారులు స్వీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి అన్నపూర్ణ, సిడిపిఓ నిర్మల జ్యోతి, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

# తానాకలాన్‌లో వికసిత్ భారత్ సంకల్పయాత్రలో పాల్గొన్న ఎంపీ అరవింద్

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి






ప్రతీ ఒక్క పేద కుటుంబం ఎన్ని పథకాలకైనా దరఖాస్తు చేసుకోవచ్చని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పేర్కొన్నారు.వికసిత్ భారత్ సంకల్పయాత్రలో భాగంగా శనివారం ఎడపల్లి మండలంలోని తానాకలాన్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీ అరవింద్ పాల్గొని ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు రేషన్ కార్డు ఉన్న ప్రతి పేద కుటుంబం అర్హులేనన్నారు.ప్రజలు తమ ఆధార్ కార్డులను అప్డేట్ చేసుకోవాలని ప్రతి ఒక్కరూ బ్యాంకు ఖాతాలను కలిగి ఉండాలని సూచించారు.కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా అనేకమంది లబ్ధి పొందుతున్నారని ప్రతి ఒక్కరూ పథకాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పేదలు నిర్మించుకునే ఇంటి కోసం కేంద్ర ప్రభుత్వం ఆవాస్ యోజన పథకం కింద రెండు లక్షల రూపాయలను అందజేస్తుందని,ముద్రలోన్ల ద్వారా చిరు వ్యాపారులకు చేయూతనిస్తుందన్నారు.ఉజ్వల స్కీం ద్వారా పేదలకు వంట గ్యాస్ కనెక్షన్లు అందజేస్తూ సబ్సిడీని అమలు చేస్తుందన్నారు.కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయితీలకు అనేక నిధులను పంపిణీ చేస్తుందని ఈనిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల వద్దకు చేర్చడం కోసమే వికసిత్ భారత్ సంకల్పయాత్ర పేరిట కార్యక్రమాలు కొనసాగు తున్నాయన్నారు. ఒక్క లబ్ధిదారుడు ఎన్ని పథకాలు కైనా దరఖాస్తు చేసుకోవచ్చని అన్ని పథకాలకు అర్హులే అని అన్నారు.మోడీ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ఉచితంగానే బ్యాంకు ఖాతాలను తెరుచుకునే వీలును కల్పించిందని, ఈ ఖాతాలలో పథకాలకు అర్హులైన వారికి డబ్బులు జమ చేయబడతాయని తెలిపారు.ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి,అడ్లూరి శ్రీనివాస్,బిజెపి బోధన్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్,ఎంపిడిఓ గోపాలకృష్ణ,ఎంపిఓ సుభాష్ చంద్ర బోస్, సర్పంచ్ భాస్కర్,అసెంబ్లీ కో కన్వీనర్ సూరకిరణ్, ఎడపల్లి మండల అధ్యక్షుడు ఇంద్రకరణ్, వైద్య సిబ్బంది,వివిధ శాఖల అధికారులు,బిజెపి సీనియర్ నాయకులు,ప్రధాన కార్య దర్శిలు, ప్రజాప్రతినిధులు,బూత్ అధ్యక్షులు,వివిధ మోర్చాలా అధ్యక్షులు, కార్యకర్తలు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్పస్వామి దేవస్థానం వారి 32వ వార్షిక పూజా మహోత్సవం

**హరిహర పుత్రుని కృప ప్రజలు అందరిపై ఉండాలీ..**

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి వివేకానంద నగర్ శ్రీ అయ్యప్పస్వామి దేవస్థానం వారి 32వ వార్షిక పూజా మహోత్సవంలో భాగంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో ఆలయ పూజారులచే ఉదయం లక్ష్మి గణపతి హెూమం, గోమాత పూజ కార్యక్రమం అనంతరం అష్టోత్తర కలశాభిషేకం కార్యక్రమం వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములు పాల్గొని కలశాభిషేకం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ... హరిహర పుత్రుని కృప అందరిపై ఉండాలని కోరినట్లు తెలిపారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. అలాగే సాయంత్రం ఆరు గంటలకు కూకట్ పల్లి పురవీధుల్లో అయ్యప్ప స్వామి ఊరేగింపు అత్యంత వైభవంగా జరుగుతుందని ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి రాజేశ్వర్ రావు కుటుంబ సభ్యులు, అయ్యప్ప స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి ఎఫ్‌పిఓ రైస్ స్టోర్స్‌లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా అదనపు పాలనాధికారి (స్థానిక సంస్థలు) బి రాహుల్**



టైమ్స్ ఆఫ్ వార్త - మంచిర్యాల జిల్లా

గోదావరి ఎఫ్ పి ఓ రైస్ స్టోర్స్ లలో నాణ్యమైన జైశ్రీరామ వడ్లను రైతుల నుండి సేకరించి ఎక్కువ పాలిష్ లేకుండా ధాన్యాన్ని మిల్లింగ్ చేసి కల్తీ లేకుండా తక్కువ ధరకు బియ్యం అందించడం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు పాలనాధికారి (స్థానిక సంస్థలు) బి రాహుల్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేసిన గోదావరి ఎఫ్.పి.ఓ. రైస్ స్టోర్ ను జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి శేషాద్రి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు పాలనాధికారి మాట్లాడుతూ, జిల్లాలోని మహిళా సంఘాలతో భీమారం, జైపూర్ మండలాలలో గోదావరి రైతు ఉత్పత్తిదారుల సంఘం ఏర్పాటు చేసిన రైతుల నుండి నాణ్యమైన జైశ్రీరామ వడ్లను సేకరించడం జరిగిందని తెలిపారు. ఈ ధాన్యాన్ని ఎక్కువ పాలిష్, కల్తీ లేకుండా గోదావరి రైతు ఉత్పత్తిదారుల సంఘం సభ్యుల పర్యవేక్షణలో మిల్లింగ్ చేయడం జరిగిందని, క్వింటాల్ కు 5 వేల 800 రూపాయల ధరతో ఎలాంటి లాభాపేక్ష లేకుండా విక్రయ కేంద్రం విక్రయించేందుకు నిర్ణయించడం జరిగిందని తెలిపారు. విక్రయ కేంద్రం నుండి ఇతర ప్రాంతాలకు సరఫరా చేయడానికి అదనపు రవాణా చార్జీలతో సౌకర్యం కల్పించడం జరిగిందని, బియ్యం కావలసిన వారు 9652004886, 7337488828, 9121103856 నంబర్లలో సంప్రదించవచ్చుని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, విక్రయ కేంద్రం నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తాం



**రిటైర్డ్ ఉద్యోగుల సదస్సులో మంత్రి తుమ్మల**

టైమ్స్ ఆఫ్ వార్త - ఖమ్మం

రాష్ట్ర ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యలను క్యాబినెట్లో చర్చించి వాటిని పరిష్కరిస్తుందని వ్యవసాయ మరియు చేనేత శాఖామంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. స్థానిక భక్తరామదాసు కళాక్షేత్రంలో కళ్యాణం కృష్ణయ్య అధ్యక్షతన జరిగిన పెన్షనర్స్ డే సందర్భాన్ని పురస్కరించుకొని జరిగిన విశ్రాంత ఉద్యోగుల సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం ఉద్యోగుల పట్ల వ్యవహరించిన విధంగా తమ ప్రభుత్వం ఉండదని ప్రభుత్వం ఏర్పాటులో మీ కృషి మరువలేనిదని అన్నారు. విశ్రాంత ఉద్యోగుల ఆకాంక్షల మేరకే పని చేస్తుందని ఉద్యోగులు కోరుకున్న విధంగా ప్రభుత్వ మార్పు జరిగిందని విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఆరోగ్య కార్డుల సమస్య తో పాటు పెండింగ్ డి ఏల విడుదల నూతన పిఆర్సి తదితర సమస్యలను రాష్ట్ర నాయకులతో చర్చించి వాటిని తప్పక పరిష్కరిస్తుందని గత ప్రభుత్వ లాగా ఉద్యోగ వ్యతిరేక విధానాలను అమలు చేయదని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుబ్బయ్య విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న నగదు రహిత వైద్యం నూతన పే రివిజన్ అమలు మొదటి తేదీనే ప్రతి నెల పెన్షన్ స్పెషల్ టీచర్ల సర్వీసును పెన్షన్కు వర్తింప చేసే విధంగా మరియు వైద్య ఖర్చుల బిల్లులు కొన్ని నెలలుగా ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న బిల్లుల చెల్లింపు 2021 మార్చి లోగా రిటైర్ అయిన ఉద్యోగుల ఆర్థిక రాయితీలను వెంటనే చెల్లించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మంత్రి తుమ్మల కి అందజేశారు. రాష్ట్ర సంఘ అధ్యక్షులు జి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల అతి ప్రధాన సమస్య నగదు రహిత వైద్యం ఇది అత్యంత ప్రధాన సమస్య అని గ్రాత్యుటీ రికవరీ 15 సంవత్సరము నుండి 12 సంవత్సరమునకు తగ్గించాలని నగదు రహిత వైద్యం అమలుకు వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్రంలో అతిపెద్ద సంఘం ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అయినది. రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ మాట్లాడుతూ స్పెషల్ టీచర్ల సర్వీసును ఆంధ్ర ప్రభుత్వం లాగా మన రాష్ట్రంలో కూడా ఆ సర్వీసును పెన్షన్ కు వర్తింప చేసే విధంగా చూడాలని నూతన ప్రభుత్వం పై ఎంతో ఆశగా ఉన్నామని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుబ్బయ్య విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న నగదు రహిత వైద్యం నూతన పే రివిజన్ అమలు మొదటి తేదీనే ప్రతి నెల పెన్షన్ స్పెషల్ టీచర్ల సర్వీసును పెన్షన్కు వర్తింప చేసే విధంగా మరియు వైద్య ఖర్చుల బిల్లులు కొన్ని నెలలుగా ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్న బిల్లుల చెల్లింపు 2021 మార్చి లోగా రిటైర్ అయిన ఉద్యోగుల ఆర్థిక రాయితీలను వెంటనే చెల్లించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మంత్రి కి అందజేశారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా గౌరవాధ్యక్షులు ఎర్నేని రామారావు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగుల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యల పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని రాష్ట్ర నాయకులతో చర్చించి వాటి పరిష్కారం కొరకు చర్యలు తీసుకోవాలని మొదటి తేదీనే పెన్షన్ చెల్లించే విధంగా ప్రస్తుత ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చే విధంగా చూడాలని కోరారు . ఈ సదస్సుకు ముందుగా గుడిపూడి శ్రీనివాసరావు మనవరాలు గుడిపూడి పాల్య ప్రదర్శించిన కూచిపూడి నాట్యం సభికులందరినీ ఆకట్టుకున్నది. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సదస్సులో మాజీ శాసనమండలి సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ , జిల్లా కోశాధికారి వి సత్యనారాయణ , సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు చంద్రమోహన్ , టీ జీవో రాష్ట్ర నాయకులు ఏలూరు శ్రీనివాస్ , విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు డీకే శర్మ , తాళ్లూరు వేణు, చెంచు రెడ్డి, జనార్ధన్, వీరయ్య , సాంబశివరావు , దుర్గాదేవి , పూర్ణచంద్రరావు, కాజా మొయినుద్దీన్ , కూతురు కృష్ణమూర్తి, సి బాబురావు, ఎం సత్యనారాయణ , జగన్మోహన్రావు , రాధాకృష్ణ , వెంకట్ నారాయణ , జిల్లాలోని 14 మండల శాఖల బాధ్యులు మరియు ఈ సదస్సులో 800 పైగా విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు .

# గీత కార్మికులకు పెండింగ్ ఎక్స్ గ్రేషియా వెంటనే చెల్లించాలి..రాజేందర్ గౌడ్.



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

గీతా కార్మికులకు పెండింగ్లో ఉన్న ఎక్స్రేషియాలను వెంటనే చెల్లించాలని మహబూబాబాద్ జిల్లా గౌడ జన హక్కుల పోరాట సమితి (మోకు దెబ్బ) జిల్లా అధ్యక్షులు ముంజాల రాజేందర్ గౌడ్ అన్నారు. శనివారం మహబూబాబాద్ జిల్లాకేంద్రం లో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ జిల్లా సమావేశంజరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు పెండింగ్ లో ఉన్న ఎక్స్ గ్రేషియాలను వెంటనే చెలించాలని అన్నారు.గత ప్రభుత్వం గత ఐదు నెలల నుండి ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుండి పడి చనిపోయిన, గాయపడిన గీత కార్మికులకు ఎక్స్ గ్రేషియాలను ఇంతవరకు చెలించలేదన్నారు. అలాగే గత ప్రభుత్వం లో గీత కార్మికులకు సేఫ్టీ మోకులు ఇస్తానని వాగ్దానం చేసి అమలు చేయలేదని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే గీత కార్మికులకు ఎక్స్ గ్రేషియాలు,సేఫ్టీ మోకులు అదించాలని డిమాండ్ చేశారు ,అలాగే తాటి చెట్టు 10ఫిట్ల నుండి 15ఫిట్ల వరకు వుండే విధంగా ప్రభుత్వం తాటి వనం పైన పరిశోధనా చేయాలనీ కోరారు. ప్రతి గ్రామం లో గీత కార్మికులకు 5ఎకరాలు కేటాయించి తాటి,ఈత వనం పెట్టించాలని కోరారు,అలాగే కళ్ళు గీత కార్పొరేషన్ కు చైర్మన్, పూర్తి కమిటీ నియమించాలని, కార్పొరేషన్ కు 500కోట్లు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశం లో జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిగె భద్ర సేన గౌడ్, గడ్డం సమ్మయ్య గౌడ్,గౌరవ అధ్యక్షులు గాడిపెల్లి శేఖర్ గౌడ్,కార్యనిర్వాహక అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ గౌడ్,అధికార ప్రతినిధి లింగాల వీరబద్రం గౌడ్,ఉపాధ్యక్షులు బొమ్మగాని మహేష్ గౌడ్,కురవి మండలం అధ్యక్షులు గిరగని రమేష్ గౌడ్,చిన్న గూడూరు అధ్యక్షులు గుండగాని వేణు గౌడ్,ఇనుగుర్తి అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్,కేసముద్రం అధ్యక్షులు తండా అనిల్ గౌడ్, మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

ఆదివారం,
31-12-2023



## బాన్సువాడ లో ఘనంగా కమీషనర్ రమేష్ కుమార్ జన్మదిన వేడుకలు




టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:

బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ రమేష్ కుమార్ జన్మదిన వేడుకలను శనివారం మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ డాక్టర్ జంగం గంగాధర్, వైస్ చైర్మన్ షేక్ జుబేర్ లఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కమిషనర్ రమేష్ కుమార్ కు శాలువా కప్పి, పూలమాలవేసి, ఘనంగా సత్కరించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కేక్ కట్ చేసి పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నార్ల నందకిషోర్ గుప్తా, తోపాటు బారాస నాయకులు నార్ల ఉదయ్ కుమార్ గుప్తా, మున్సిపల్ సిబ్బంది, నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, తదితరులు, పాల్గొన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమంపై అవగాహన కల్పించిన కలెక్టర్



టైమ్స్ అఫ్ వార్త – ఖమ్మం

ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఖమ్మం నగరం 14వ డివిజన్ మధురానగర్, గొల్లగూడెం ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సభల్లో పాల్గొని, ప్రజలకు ప్రజాపాలన కార్యక్రమంపై అవగాహన కల్పించారు.

## అక్రమ నిర్మాణాన్ని కూల్చివేసి 415 గజాల విలువైన ప్రభుత్వ భూమి ప్రభుత్వ భూమని స్వాధీనం

### పగడాల అక్రమ దందా కు చెక్

టైమ్స్ అఫ్ వార్త – ఖమ్మం

ఖమ్మం నగరం బైపాస్ రోడ్డు రామాలయం వద్ద షెడ్ స్ట్రక్చర్‌లో రెండు గదులు, హాల్ నిర్మాణం తమకు సంబంధం లేని ఆస్థిని వేరొక ఆస్థికి సంబంధించిన ఆధారాలతో విచారణ అధికారిని తప్పుదోవ పట్టించి ప్రభుత్వ ఉత్తర్వునెం.59 క్రింద అక్రమంగా 415 గజాల విలువైన ప్రభుత్వ భూమిని ప్రభుత్వ ధర చెల్లించి రిజిస్ట్రేన్ ద్వారా క్రమబద్దీకరణ చేయించుకున్న కార్పోరేటర్ పగడాల శ్రీవిద్య భర్త పగడాల నాగరాజు రిజిస్ట్రేషన్‌ను రద్దుపరచి అక్రమ నిర్మాణాన్ని కూల్చివేసి విలువైన ప్రభుత్వ భూమిని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ స్వాధీనం చేసుకొని రక్షణ చర్యలు తీసుకోవడం జరిగింది.

## యూనియన్లకు అతీతంగా కార్మిక హక్కులను కాపాడుతాం

టైమ్స్ అఫ్ వార్త – మందమర్రి



సింగరేణి గుర్తింపు కార్మిక సంఘంగా యూనియన్లకు అతీతంగా, ఐక్యంగా ఉద్యమించి, కార్మిక హక్కులను కాపాడుతామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమానాథుని సుదర్శన్ లు తెలిపారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శనివారం ఏరియాలోని సివిల్ విభాగంలో ఆత్మీయ సమ్మేళన నిర్వహించి, అనంతరం ద్వార సమావేశం నిర్వహించగా, ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముందుగా సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలలో పోరాడే, కార్మికులను, కార్మిక హక్కులను కాపాడే ఎర్రజెండా యూనియన్ ఆయన ఏఐటీయూసీ ని ఆదరించి, ఏరియాలో ప్రాతినిధ్య సంఘంగా, సింగరేణి వ్యాప్తంగా గుర్తింపు సంఘంగా గెలిపించిన కార్మిక వర్గానికి ధన్యవాదాలు తెలిపారు. ఏరియాలో, సింగరేణిలో గెలిచిన సంఘంగా, కార్మిక హక్కులను కాపాడే విధంగా, యాజమాన్యం, ప్రభుత్వాలతో మాట్లాడి, కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఎన్నికలు ఇచ్చినటువంటి హామీలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామని తెలిపారు. సింగరేణిలో సర్కారు సంఘాలతో కార్మికుల సమస్యలు పరిష్కారం కావని గ్రహించి, ఏఐటీయూసీ కి పట్టం కట్టినందుకు కార్మికుల రుణం తీర్చుకుంటామని, ఈ గెలుపును కార్మికుల విజయంగా అభివర్ణిస్తూ, గెలుపును కార్మికులకే అంకితం చేశారు. అదేవిధంగా కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తూ, వారి న్యాయమైన కోరిక మేరకు హై పవర్ కమిటీ వేతనాలు యాజమాన్యంతో పోరాడి అమలు చేయిస్తామని తెలిపారు. అనంతరం సివిల్ విభాగం నూతన పిట్ కమిటీని ఎన్నుకున్నారు. యూనియన్ సివిల్ విభాగం పిట్ ఉపాధ్యక్షుడిగా మర్రి వెంకటేశ్వరరావు, పిట్ కార్యదర్శిగా కాల్వల శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా సిహెచ్ రాజేందర్, ఆర్గనైజర్ గా బాల మురళి, కోశాధికారిగా బోనాల మహేందర్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, ఏరియా నాయకులు పెద్దపల్లి బానయ్య, ఏరియా వర్క్ షాప్ పిట్ కార్యదర్శి సిహెచ్చి శర్మ, ట్రేడ్ మేన్స్ నాయకులు టేకుమట్ల తిరుపతి, వెల్ది ప్రభాకర్, డ్రైవర్స్ ఇంచార్జ్ సుంకరి లక్ష్మణ్, మస్కా భూమయ్య, సివిల్ విభాగం సీనియర్ నాయకుడు జి తిరుపతి, గోవిందుల శ్రీనివాస్, వర్క్ షాప్ నాయకులు కన్నబోయిన రాజయ్య, బొడ్డుపెల్లి సదానందం తదితరులు పాల్గొన్నారు.

# అవిశ్వాసం పెట్టుడు పెట్టుడే..

**భువనగిరి మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌ను దింపుడు దింపుడే?**

**అదనపు కలెక్టర్ వీరారెడ్డికి అవిశ్వాస తీర్మానం దరఖాస్తు అందజేత..**

**అవిశ్వాస పిటిషన్‌పై 31మంది కౌన్సిలర్ సంతకాలు.**

టైమ్స్ ఆఫ్ వార్త – యాదాద్రి



రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఓటమి పాలు కావడంతో మున్సిపాలిటీల పరిధిలో రాజకీయాలు శరవేగంగా మారుతున్నాయి. గత సంవత్సరం టిఆర్ఎస్ పార్టీ తమ పార్టీ చైర్మన్, వైస్ చైర్మన్‌లను కాపాడుకోవడం కోసం మున్సిపల్ చట్టం 2019 ద్వారా మున్సిపాలిటీలలో టిఆర్ఎస్ పార్టీ పరంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్ లపై ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానాలను ప్రవేశపెట్టకుండా చట్టసరణ చేయడం, రాష్ట్ర గవర్నర్ తన వద్ద ఆ బిల్లును పెండింగ్ పెట్టుకోవడం, రాష్ట్రంలోని 30 మున్సిపాలిటీల టిఆర్ఎస్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ పై హైకోర్టులో రేట్ పిటిషన్ వేయడంతో అవిశ్వాస తీర్మానాల నోటీసులు ఆయా జిల్లా కలెక్టర్ ల వద్ద పెండింగ్ లో ఉండిపోయిన విషయం తెలిసింది.

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం రావడంతో మున్సిపాలిటీలలో టిఆర్ఎస్ పార్టీలకు చెందిన చైర్మన్, వైస్ చైర్మన్‌లు ప్రతిపక్షాల ఆత్మగౌరవానాలను దెబ్బ తీస్తూ తన సొంత పార్టీ కార్యకర్తలకు మాత్రమే లబ్ధి చేకూరుస్తున్నారన్న ఆరోపణలతో భువనగిరి మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్ లపై రాజకీయాలకతీతంగా భువనగిరి మున్సిపాలిటీలోని 35 మంది కౌన్సిలర్లలలో 31 మంది కౌన్సిలర్లు యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలిసి అవిశ్వాస నిర్మాణం నోటీసును అందజేశారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా భువనగిరి మున్సిపాలిటీకి టిఆర్ఎస్, చైర్మన్ వైస్ చైర్మన్‌లు ఇటీవల కాలంలో రాయగిరి గ్రామపంచాయతీ భువనగిరి మున్సిపాలిటీలో చేరిపోవడంతో రాయగిరి వార్డుకు చెందిన ఇరువురిని మాజీ ఎమ్మెల్యే పల్లె శేఖర్ రెడ్డి చైర్మన్ వైస్ చైర్మన్ పదవులను అంటగట్టిన విషయం తెలిసిందే. అప్పట్లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలను గెల్చుకోవడంతో పరిపాలన వారి చేతుల్లోనే ఉండేది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వచ్చిన నిధులను ఎమ్మెల్యేకు అనుకూలంగా ఉన్న కౌన్సిలర్‌లకే అధిక మొత్తంలో నిధులు కేటాయించడం జరిగేది. ఎమ్మెల్యే పై ఉన్న భయంతో అనేక మంది ప్రతిపక్ష పార్టీలకు చెందిన కౌన్సిలర్లు బాహాటంగా విమర్శిస్తే తమ వాళ్లకు రావలసిన అభివృద్ధి పనులు ఎక్కడ కుంటుపడతాయి అన్న భయంతో వ్యవహరించేవారు. గత సంవత్సరం భువనగిరి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లపై అవిశ్వాసం తీర్మానం పెట్టాలంటూ టిఆర్ఎస్ పార్టీకి చెందిన కొంతమంది కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లతో కుమ్మక్కైన విషయం అప్పట్లో గత కలెక్టర్ అందజేసిన అవిశ్వాస తీర్మానం నోటీస్ పై 19 మంది కౌన్సిలర్లు మాత్రమే సంతకాలు చేసి చేసిన విషయం తెలిసింది.

అప్పట్లో రాజకీయాలకతీతంగా కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పదవికి అధికార పక్షంలోని వారికే ఇస్తామంటూ బంపర్ ఆఫర్ ను ప్రకటించిన టిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు బయటికి రాని విషయం కూడా పాఠకులకు విదితమే. ఇటీవల కాంగ్రెస్ పార్టీ అధికారం రావడంతో భువనగిరి మున్సిపాల్టీలో 16 మంది బిఆర్ఎస్ కౌన్సిలర్లు, 9 మంది కాంగ్రెస్ కౌన్సిలర్లు, ఆరుగురు బిజెపి కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం నోటీసుపై సంతకాలు చేసి యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి కి గతంలో ఇచ్చిన నోటీస్ కు అదనంగా ఫార్మేట్లో సంతకాలు పెట్టి అందజేశారు. ఈ ప్రక్రియతో చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య లు అవిశ్వాసాన్ని ఎదుర్కోవాల్సి వస్తుంది. టిఆర్ఎస్ ప్రభుత్వం స్వతంత్ర కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీలోని ఇద్దరు కౌన్సిలర్లు, బిజెపి పార్టీకి చెందిన మరో ఇద్దరు కౌన్సిలర్లు గులాబీ కడువ కప్పుకొన్న విషయం తెలిసిందే. గతంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన కొంతమంది కౌన్సిలర్లు లోపాయి కారిగా కుమ్మక్కై చైర్మన్ వైస్ చైర్మన్ పై అసమ్మతి నోటీసు ఇచ్చేందుకు ప్రయత్నాలు చేసిన విషయం తెలిసిందే. అప్పట్లో మాజీ ఎమ్మెల్యే పల్లె శేఖర్ రెడ్డి పసిగట్టిన విషయం తెలుసుకున్న వారు వారి ప్రయ త్నాలను అప్పట్లో విరమించుకున్న విషయం కూడా తెలిసిందే. తదనంతరం ఎన్నికలు రావడం, ఎమ్మెల్యే పల్లె శేఖర్ రెడ్డి గెలుపు కోసం ముమ్మరంగా ప్రచారం చేసి చేసినట్లే నటించా రాన్న పైళ్ళ వర్గం ఆలస్యంగా పసిగట్టింది. ఈ నేపథ్యంలో గత పక్షం రోజులుగా బిఆర్ఎస్ రాజకీయ పార్టీకి చెందిన కొంత మంది కౌన్సిలర్లు మరి కొంతమంది కౌన్సిలర్లతో క్యాంపు రాజకీయాలు నిర్వహించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా బిజెపి పార్టీకి చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి కౌన్సిలర్ మాయ దశరత కూడా ముందుగా అవిశ్వాస తీర్మానం నోటిస్ ఇచ్చి చైర్మన్, వైస్ చైర్మన్ వ్యక్తులకు దించిన అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ పదవి ఎవరికి దక్కాలి అన్న విషయంపై చర్చించుకుందాం అన్న సమ్మతితో ప్రస్తుతానికి ముందుకు సాగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. అంతేగాక చైర్మన్ వైస్ చైర్మన్ కాలపరిమితి మరో సంవత్సరం కాలం మాత్రమే ఉండడంతో లక్షాధి రూపాయలు వెచ్చించి ఆపదవులు పొందటం లాభమా అన్న వంశంపై సుదీర్ఘంగా విచారిస్తున్నట్లు సమా చారం. అంతేగాక భువనగిరి మున్సిపల్ చైర్మన్ అంటే పట్టణా నికే ప్రథమ పౌరుడు అని అటువంటి వ్యక్తి హుందా తనంతో, వ్యక్తి వికాస కలిగిన విద్యావంతుడైతే మంచిదన్న అభిప్రా యంతో అనేకమంది కౌన్సిలర్లు అభిప్రాయ పడుతున్నట్లు విశ్వసినీయసమాచారం. ఈ నేపథ్యంలో ఇటీవల జరిగిన ఎమ్మె ల్యే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి,ఓటమిపాలైన ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి రంగంలో దిగి తన పార్టీ మెజార్టీ కౌన్సిలర్లను కాపాడుకుంటాడా, లేక అతనిపై విజయం సాధించిన కాంగ్రెస్ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అదైనా శైలిలో రాజకీయ చతురతతో వ్యవహరించి భువనగిరి చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను కైవసం చేసుకుని తన పార్టీ కౌన్సిలర్ లకు కట్ట బెట్టుతాడా. లేక బిజెపి కౌన్సిలర్లతో చేయి కలిపి చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను కైవసం చేసుకుంటారా వేచి చూడాల్సిందే. కౌన్సిలర్ లతో క్యాంపు రాజకీయాలు నిర్వహించాలంటే అధిక మొత్తంలో ఖర్చు వెచ్చించాల్సి వస్తుంది. ఈ మొత్తం ఖర్చు ఎవరు భరించాల్సి వస్తుందన్న ప్రశ్న ప్రతి ఒక్కరి మనసులో కలుగుతున్న ప్రశ్న. పై పైకి మాత్రం ఎవరు చెప్పు లేక పోతున్నారన్న విషయం తెలిసిందే.

## అలీసాగర్ ఉద్యానవనాన్ని పరిశీలించిన ఎంపీ అరవింద్



టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి






ఈనెల 28న వీచిన భారీ గాలి దుమారం ఎడపల్లి మండలంలోని పలు గ్రామాల్లో బీభత్సం సృష్టించింది. కొన్ని గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు పెద్ద పెద్ద చెట్లు నేలకొరగగా సెల్ టవర్లు వందల సంవత్సరం నాటి భారీ వృక్షాలు నేలకొరిగాయి.అంతేకాకుండా ఎడపల్లి మండలంలోని అలీసాగర్ ఉద్యానవనంలో భారీ గాలి దుమారం భీభత్సం సృష్టించడంతో నేటికీ కోలుకోలేని పరిస్థితి నెలకొంది.సెలవు దినాల్లో పర్యాటకులకు ఆహ్లాదాన్ని అందించే అలీసాగర్ ఉద్యానవనం విరిగిపోయిన చెట్లతో దర్శనమిస్తోంది.దీంతో గత నెల రోజులుగా ఉద్యానవనం పూర్తిగా మూతబడింది. పర్యాటకు లేకపోవడంతో బోసిపోయింది.ఈమేరకు ఠానాకలాన్ గ్రామంలో శనివారం నిర్వహించిన భారత్ సంకల్పయాత్ర లో భాగంగా గ్రామానికి విచ్చేసిన ఎంపీ అరవింద్ కు గ్రామయువకులు బోటింగ్ నిర్వాహకులు పరిస్థితిని వివరించారు.దీంతో అలీసాగర్ ఉద్యానవనాన్ని ఎంపీ అరవింద్ పరిశీలించారు. ఉద్యానవనం మొత్తం విరిగిపోయిన చెట్లతో నిండిపోవడంతో ఆయన ఆశ్చర్యం వ్యక్తం చేశారు.గత నెల రోజులుగా ఎలాంటి చర్యలు లేవని ఉద్యానవనం నిర్వాహకులు ఎంపీ అరవింద్ కు తెలిపారు దీంతో స్పందించిన ఎంపీ అరవింద్ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## నూతన సంవత్సర వేడుకలు ఆనందోత్సవాలతో జరుపుకోవాలి

### ఎస్పీ సింధు శర్మ

టైమ్స్ ఆఫ్ వార్త – కామారెడ్డి ప్రతినిధి



నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ సింధు శర్మ తెలిపారు. వినోదం విషాదంగా మారకుండా వేడుకలు జరుపుకోవాలి.ప్రతి ఒక్కరూ ప్రభుత్వం విధించిన నియమ నిబంధనలు పాటించి వేడుకలు జరుపుకోవాలన్నారు.మద్యం సేవించి అతివేగంగా వాహనాలు నడిపే వారిపై, బైకులపై ట్రిబుల్ రైడింగ్ చేస్తూ, కేరింతలు కొడుతూ, బైకులను స్నేక్ డ్రైవింగ్ చెస్తూ, తోటి వారికీ ఇబ్బంది కలిగిస్తూ, అశాంతి వాతావరణం కలిగించాలని చూస్తే వారిని గుర్తించి, వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతు ఒదన్నారు.నూతన సంవత్సరం సందర్భంగా కామారెడ్డి జిల్లా పోలీసు అధికారులు ప్రజలకు, పిల్లలకు వారి తల్లిదండ్రులకు తగు సూచనలు చేశారు.అదేవిధంగా రాత్రి 12 గంటల తరువాత రోడ్ల పై కేకులు కట్ చేసినా, డిజేలు పెట్టి డాన్సులు చేసినా, మద్యం సీసాలతో బహిరంగంగా తాగుతూ కనిపించిన వారిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు.నూతన సంవత్సరం సందర్భం గా అతి ఉత్సాహం చూపిస్తూ, ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తిస్తూ ప్రభుత్వ ఆస్తులను కానీ, ప్రజల ఆస్తులని కానీ, ధ్వంసం చేస్తే వారిపై కేసులు మరియు నష్టపరిహారం పై చర్యలుంటాయి.నూతన సంత్సర శుభాకాంక్షలు చెప్పే క్రమములో అసభ్య సందేశాలు, అసభ్య ఫోటో లు పంపించిన, అసభ్య ఆడియోలు పంపిస్తే వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకొనబడును. నూతన సంత్సర వేడుకలు ప్రశాంత వాతావరణములో జరుపుకొనుటకు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పరిధిలో రాత్రి 12 గంటల తర్వాత వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు, నిర్వహించడం జరుగుతుంది.నూతన సంత్సర వేడుకలలో భాగంగా తల్లి దండ్రులకు విజ్ఞప్తి ఏమనగా మీమీ పిల్లలతో కుటుంబ సమేతముగా ఇళ్ళలోనే వేడుక జరుపుకోవాలి. ఏదైనా జరగరానిది జరిగితే పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుం దని అది గమనించగలరు.మైనర్ పిల్లలకు ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు ఇవ్వవద్దు.ఒకరోజు ఆనందానికి భవిష్యత్తు అందాకారం చేసుకోవద్దు. వేడుకలు ప్రశాంతంగా జరగడానికి ప్రజలందరూ సహకరించాలి.న్యూ ఇయర్ వేడుకల్లో డీజేలు నిషేధించడం జరిగింది. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే సిజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.జిల్లా పరిధిలో 31-12-2021 రాత్రి 12 గంటల నుండి మరుసటి రోజు ఉదయం 4 గంటల వరకూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందని, కామారెడ్డి జిల్లా పోలీసు పరిధిలో ప్రభుత్వ ఉత్తర్వులను అతిక్రమించేవారిని గుర్తించేందుకుగాను ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేయడంతో పాటు, ప్రధాన రోడ్డు మార్గాలు మరియు ఇతర రోడ్డు మార్గాలపై పోలీస్ బృందాలచే ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం, 31-12-2023


# హద్దులు మీరి ప్రవర్తించవద్దు

**మందమర్రి సిఐ మహేందర్ రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - మందమర్రి



నూతన సంవత్సర వేడుకలను ఆనందోత్సవాల నడుమ నిర్వహించుకోవాలని, హద్దులు మీరి ప్రవర్తించవద్దని మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి మహేందర్ రెడ్డి సూచించారు. డిసెంబర్ 31 రాత్రి తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించిన భద్రత, ప్రమాద, నష్ట నివారణ చర్యలను శనివారం ప్రకటనలో ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డిసెంబర్ 31 రాత్రి నిర్వహించుకునే నూతన సంవత్సర వేడుకల సందర్భంగా మందమర్రి సర్కిల్ పరిధిలోని పట్టణాల్లో, మండల కేంద్రాల్లో, గ్రామాల్లో పెట్రోలింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ లు ముమ్మరంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మహిళలు, పిల్లలు త్వరగా ఇళ్లకు చేరుకోవాలని, రాత్రిపూట బయట తిరిగి అవస్థలు పడవద్దని సూచించారు. ఎవరన్నా అసభ్యంగా ప్రవర్తిస్తే వెంటనే 100కు డయల్ చేయాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడప రాదని, డివిజన్ వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించి, కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అధిక వేగంతో వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడవద్దని, అదేవిధంగా హెల్మెట్ లేకుండా సైతం వాహనాలు నడుపరాదని సూచించారు. మైనర్ యువకులకు ద్విచక్ర వాహనాలు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని, మైనర్ యువకులకు వారి తల్లిదండ్రులు వారికి వాహనాలు ఇవ్వరాదని, పట్టుబడితే వాహనం ఇచ్చిన వారి మీద సైతం కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అధిక శబ్దాలు చేస్తూ, అజాగ్రత్తగా వాహనాలు నడుపరాదని, అది ప్రాణాలకే ప్రమాదమని సూచించారు. గుంపులు గుంపులుగా రోడ్లపై కేకలు వేస్తూ తిరగడం, వాహనాలతో ర్యాలీగా వెళ్లడం చేయరాదన్నారు. రోడ్లపై కేకులు కట్ చేయడం, టపాసులు పేల్చడం చేయరాదని, డిజే లు సైతం నిషేధించడం జరిగిందని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా డీజే లు వాడినట్లయితే వాటిని సీజ్ చేసి, చట్టపరమైన చర్య తీసుకుంటామన్నారు. ఇండ్లల్లో వేడుకలు నిర్వహించుకునే వారు పక్కవారికి ఇబ్బంది కలిగించకూడదని తెలిపారు. రాత్రి సమయంలో త్రిపుల్ రైడింగ్, వాహనాల సైలెన్సర్ లను తీసివేసి, వాహనాలు నడుపుతూ, శబ్ద కాలుష్యం చేస్తూ, ఇతరులను ఇబ్బంది పెడితే వాహనాలు సీజ్ చేస్తామన్నారు. రాత్రి ఒంటిగంట తర్వాత అనవసరంగా బయట వాహనాల మీద తిరిగితే, వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని, అదేవిధంగా బహిరంగ ప్రదేశాల్లో ప్రభుత్వ స్థలాల్లో మద్యం సేవిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ప్రతి ఒక్కరు పోలీస్ శాఖకు సహకరించి, ఆనందంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాల్సిందిగా కోరారు.

## ఘనంగా జెఎన్‌టియూ యూనివర్సిటీలో నేడు ఫ్రెషర్స్ డే నూతన విద్యార్థులకు స్వాగతవేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



జె ఎన్ టి యూ యూనివర్సిటీ కాలేజీ లో 2023-24 విద్యా సంవత్సరం, యూనివర్సిటీ ఆడిటరియంలో నేడు ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు. పలు డిపార్ట్మెంట్ ల్లో చేరిన విద్యార్థులకు కాలేజీ లో చదువుతున్న ఆయా డిపార్ట్మెంట్ విద్యార్థులు స్వాగతం తెలియచేశారు. పలు సంస్కృతీ కార్యక్రమంలో విద్యార్థులు నిర్వహించడం జరిగింది. పాటలు ,ఆటలు, పలు రకాల నూతన నృత్యం తో ఆడిటరియం కేరింతల తో సంతోషాలో నిండి పోయింది. వేడుకలు చాలా ఘనంగా విద్యార్థులు నిర్వహించారు కొత్త గా చేరిన విద్యార్థులు లు యూనివర్సిటీ కాలేజీ లో గల పలు సౌకర్యాలు ల్యాబ్ లు ఆయా డిపార్ట్మెంట్ లో ఉన్న సాంకేతిక పరిజ్ఞానం పూర్తి స్థాయి లో విద్యార్థులకు వారి తల్లి దండ్రులు కు పెద్ద స్క్రీన్ మీద చూపించారు. జె ఎన్ టి యూ యూనివర్సిటీ లో ఉన్న ఆధునిక సదుపాయాల ను వివరించారు. విద్యార్థులను ఉదేశించి యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ డాక్టర్ కట్టా నర్సింహా రెడ్డి మీకు యూనివర్సిటీ క్యాంపస్ కాలేజీ లో సిటు దొరకడం చాలా అదృష్టం ఇక్కడ మంచి ఉన్నత విద్యా భోధన చేసే అపార అనుభవం గల ప్రొఫెసర్లు మీకు విద్య ను అందిస్తారు. అది మీకు లభించిన గొప్ప అవకాశం, మీరు కూడా కాలేజీ లో ఉన్న ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ, అలాగే మీకు సబ్జెక్టు పైన ఎలాంటి అనుమానం ఉన్న విషయం సబ్జెక్టు అర్ధం కాకపోతే మళ్ళీ మళ్ళీ చెప్పే ఆచార్య వర్గం ఇక్కడ ఉన్నరు. మీ ఆలోచన లు వారి తో పంచు కొని మీకు మీరు గా గొప్ప యోగ్యత గల ఇంజనీర్ లు మంచి సమద్య మీరు నిరూపించు కోవాలి. ఈ కార్యక్రమం లో యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ కట్టా నర్సింహా రెడ్డి ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. యూని వర్సిటీ రిజిస్టర్ డాక్టర్ మంజూరు హుసేన్, రెక్టర్, డాక్టర్ గోవర్ధన్, క్యాంపస్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కే విజయ కుమార్ రెడ్డి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జీవి నర్సింహా రెడ్డి , ఫ్రెషర్స్ డే కోఆర్డినేటర్ డా. పి. ప్రసన్న డైరెక్టర్, ఈ కార్యక్రమంలో లో పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు స్వాగతం పలికిన జిల్లా మైనార్టీ జనరల్ సెక్రెటరీ ఎస్ కే జానీ పాషా

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలం లో పర్యటనకు విచ్చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కి హెలిప్యాడ్ వద్ద స్వాగతం పలికిన జిల్లా కాంగ్రెస్ మైనార్టీ జనరల్ సెక్రెటరీ జానీ పాషా అలియాస్ (సాబీర్ భాష)

# పల్లె దవాఖానాల సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎర్రుపాలెం



పల్లె దవాఖానాల సేవలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం కలెక్టర్ ఎర్రుపాలెం మండలం మామునూరు గ్రామంలోని పల్లె దవాఖానాని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో దవాఖానకు ఏఎన్ఎం రోజు వస్తున్నది అడిగి తెలుసుకున్నారు. ఏఎన్ఎం తో పాటు నర్స్ ను కేటాయించినట్లు, నర్స్ వస్తున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. బి.పి., షుగర్ లకు మందులు ఇస్తున్నరా అని గ్రామస్తులను అడిగారు. పల్లె దవాఖానలో కుక్క, పాము కాటుకు మందులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. మధిరలో ఆసుపత్రికి నూతన భవనం నిర్మిస్తున్నట్లు పనులు చివరి దశలో ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. మధిర ఆసుపత్రిలో అదనపు వైద్యులను కేటాయించామన్నారు. అంతకుముందు కలెక్టర్, గ్రామంలోని సురక్షిత త్రాగునీటి సరఫరా కేంద్రాన్ని తనిఖీ చేశారు. కేంద్రం నిర్మాణం ఎప్పుడు జరిగింది, నీటి వనరులు, ఎన్ని గ్రామాలకు నీటి సరఫరా జరిగేది అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని పేట చెరువును క్షేత్ర స్థాయిలో వెళ్లి పరిశీలించారు. చెరువులో ఇంటెక్ వెల్ గురించి అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుండి ఎర్రుపాలెం మండల అభివృద్ధి అధికారి కార్యాలయానికి వెళ్లి, ప్రజాపాలన దరఖాస్తుల భద్రతను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రారంభం రోజు గురువారం, రెండో రోజు శుక్రవారం, మూడో రోజు శనివారం మండలానికి సంబంధించి ఎన్ని దరఖాస్తులు వచ్చింది, రిజిస్టర్లతో సహా భద్రపరచిన వివరాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడి వో కార్యాలయ సూపరింటెండెంట్ తో దరఖాస్తులు, నమోదు రిజిస్టర్ తో సహా టీమ్ లీడర్ ద్వారానే తీసుకోవాలని, తీసుకు న్న దరఖాస్తులను, నమోదు రిజిస్టర్ తో సరిచూసుకొని, రశీదు ఇవ్వాలని తెలిపారు. దరఖాస్తులను జాగ్రత్తగా భద్రపరచాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, మిషన్ భగీరథ సిఇ కె. శ్రీనివాస్, ఎస్ఇ సదాశివకుమార్, ఇఇ లు పుష్పలత, వాణిశ్రీ, జెడ్పి సిఇఓ అప్పారావు, డిఆర్డీవో విద్యాచందన, జిల్లా పశుసంవర్ధక అధికారి వేణు మనోహర్, ఎర్రుపాలెం ఎంపిడివో శ్రీనివాసరావు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

**తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్**

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం




జాజిరెడ్డిగూడెం మండలం జాజిరెడ్డిగూడెం గ్రామంలో శనివారం ప్రజా పాలన అభయహస్తం 6 గ్యారెంటీ ల అమలుకు దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేసేందుకు అభయ హస్తం ప్రజాపాలన గ్రామసభల ద్వారా దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని అర్హులైన పేదలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ప్రతి ఒక్కరు దరఖాస్తులను చేసుకోవాలని సూచించారు. గ్రామాలలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా అధికారులు అప్రమత్తంగా ఉంటూ దరఖాస్తులను స్వీకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీ నర్సయ్య యాదవ్, స్థానిక సర్పంచ్ కుంభం ఉషారాణి నాగరాజు, ఎంపీటీసీ నర్సింగ నాగమ్మ శ్రీనివాస్ గౌడ్, పిడి కిరణ్ కుమార్, మండల ప్రత్యేక అధికారి రామారావు నాయక్, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్,జిల్లా ఉపాధ్యక్షులు ధరూరి యోగానంద చార్యులు,జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనురాధ కిషన్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపల్లి మధుకర్ రెడ్డి, నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్ గౌడ్, జాజిరెడ్డిగూడం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోరపాక సత్యం,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శిగ నసీర్ గౌడ్, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ గంట జయంత్,గ్రామ శాఖ అధ్యక్షులు నర్సింగ కృష్ణమూర్తి,గ్రామ యూత్ అధ్యక్షులు నోముల నరేష్,ప్రజా ప్రతినిధులు,మండల నాయకులు, అనుబంధ సంఘాలు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పండుగల ప్రజా పాలన

**ప్రజాపాలనతో ప్రతి ఒక్కరికి మేలు**

**పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం.. ఎమ్మెల్యే మందుల సామెలు..**

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం



ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. శనివారం నాగారం మండలంలోని ఫణిగిరి, వర్ధమానుకోట గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆర్గారంటీల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆరోగ్యశ్రీని 10 లక్షల పెంచుతూ రెండు గ్యారెంటీల్ని అమలు చేసి చరిత్ర సృష్టించిందని అన్నారు. రైతు భరోసా చేయూత గృహ జ్యోతి లాంటి పథకాలను పేదలకు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. చివరి నిరుపేద వరకు సంక్షేమ పథకాలు అందినప్పుడే నిజమైన ప్రజాపాలన అమలైనట్లు అని అన్నారు. అలగే నాగారం ఎక్స్ రోడ్డు నుండి వర్ధమనుకోట గ్రామపంచాయతీ వరకు డబుల్ రోడ్ వేస్తానని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో, సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు తోడుసు లింగయ్య నాగారం మండల యువజన సంఘం అధ్యక్షుడు యల్మకంటి సోమేశ్ సర్పంచులు గట్టు నరసింహారావు బోయిని శోభ లింగమల్లు పిఎసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఎంపీటీసీ ఈరేటి స్వప్న అంజయ్య అశోక్ రెడ్డి, నరసింహారెడ్డి,, యాదవ రెడ్డి, రామ్ రెడ్డి, భాను ప్రకాష్ , కొలిపాకసాయి యాదగిరి, వీరమల్లు, అధికారులు ,తుంగతుర్తి నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ పిడి కిరణ్ కుమార్ ,పి ఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, పిఆర్డి ఈ కొండయ్య ,తహశీల్దారు బ్రహ్మయ్య, ఎంపీడీవో గాలి శోభారాణి ,డిటి షాహినా బేగం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన దరఖాస్తులు అందించడంలో పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం

**కనీసం ప్రజా పాలన సమాచారం తెలపలేదంటూ గ్రామస్తుల మండిపాటు**

**ఉన్నతాధికారులు స్పందించి పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలంటున్న స్థానికులు**

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కొంతమంది అధికారులు నిర్లక్ష్య కారణంగా దరఖాస్తుదారులు ఇబ్బంది పడుతున్నారు.పేద ప్రజలకు వారి ఇంటి వద్దకే అధికారులు వచ్చి దరఖాస్తు అందజేసి సమస్యలు లేకుండా కౌంటర్లు ఏర్పాటు చేసి దరఖాస్తులు తీసుకోవాలని ఉన్నతాధికారులు కిందిస్థాయి ఉద్యోగులకు శిక్షణ ఇచ్చి ప్రజాపాలన కార్యక్రమాన్ని ఒక షెడ్యూల్ ప్రకారంగా నిర్వహిస్తూ వస్తున్న విషయం తెలిసిందే,కానీ గ్రామపంచాయతీల్లో పంచాయతీ కార్యదర్శులు మాత్రం ప్రజా పాలన విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తు సమచారం అందించకుండా చేస్తున్నారని దరఖాస్తుదారులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. వివరాల్లోకి వెళ్తే మండల పరిధిలోని చిన్నబీరవల్లి గ్రామంలో శనివారం జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో స్థానిక గ్రామ ప్రజలు వారికి తగిన దరఖాస్తులు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వాస్తవానికి జనవరి మూడో తేదీన జరగాల్సిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ఉన్నతాధికారులు గ్రామంలో శనివారం నిర్వహించడంతో ఆ సమాచారాన్ని స్థానిక పంచాయతీ కార్యదర్శి జే అజయ్ కుమార్ ప్రజలకు చేరవేయడంలో పూర్తిగా విఫలమయారని గ్రామ ప్రజలు మండి పడుతున్నారు. అసలు ఈ రోజు ప్రజా పాలన తమ గ్రామంలో ఉందన్న విషయం కొంతమందికే తెలుసని మిగిలిన వారికి తెలియలేదని ఈ సమాచారాన్ని గ్రామ ప్రజలకి సమాచారం అందించడంలో పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యం వహించారని గ్రామంలోని ప్రజలు పంచాయతీ కార్యదర్శి పై ఆరోపణలు చేశారు.అసలు కనీసం దరఖాస్తులు, వాటి కి జత చేసే పత్రాల కోసం అవస్థలు పడ్డామన్నారు.దరఖాస్తు ఏ విధంగా నింపాలో కూడా తమకు తెలియదంటూ వారు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ ఇబ్బందులు పడ్డట్లు మీడియా సాక్షిగా తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన పంచాయతీ కార్యదర్శి పై మండల ఉన్నతాధికారుల చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు ముక్తకంఠంతో కోరడం జరిగింది.ఓ వైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఏమాత్రం సహించేది లేదంటున్న ఉన్నతాధికారులు చిన్నబీరవల్లి ఘటనపై ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే?...

# టెన్త్ పరీక్షల షెడ్యూల్ విడుదల

**హైదరాబాద్,డిసెంబర్30 :** తెలంగాణలో పదో తరగతి పరీక్షల షెడ్యూల్‌ను విద్యాశాఖ అధికారులు విడుదల చేశారు. మార్చి 18 నుంచి ఏప్రిల్ 2వ తేదీవరకు పరీక్షలను నిర్వహిస్తున్నట్లు బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యూకేషన్ డైరెక్టర్ తెలిపారు. పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతాయని వెల్లడించారు. 18న ఫస్ట్ లాంగ్వేజ్, 19న సెకండ్ లాంగ్వేజ్, 21న ఇంగ్లిష్, 23న మ్యాథ్స్, 26న సైన్స్ మొదటి పేపర్, 28న సైన్స్ రెండవ పేపర్, 30న సోషల్ స్టడీస్, 1వ తేదీన ఒకేషనల్ కోర్సువారికి సంస్కృతం, అరబిక్ మొదటి పేపర్, 2న రెండవ పేపర్ పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు.

TIMES OF VARTHA (31-12-23)ff_times of varha main (13-2).qxd 12/31/2023 6:08 AM Page 9



## బింబిసారతో పోల్చుకుంటే... డెవిల్ కలెక్షన్లు అంతంతమాత్రమే?




టాలీవుడ్ నటుడు నందమూరి కల్యాణ్‌రామ్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం డెవిల్ .. ది బ్రిటిష్ సీక్రెట్ ఏజెంట్ అనేది ఉపశీర్షిక. ఈ చిత్రానికి అభిషేక్ నామా దర్శకత్వం వహించగా.. శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇక ఈ సినిమా రివ్యూ చూసుకుంటే.. డెవిల్ ఒక స్పై థ్రిల్లర్ అని చెబుతున్నారు అభిమానులు. ముఖ్యంగా డెవిల్ పాత్రని తనదైన శైలిలో కళ్యాణ్ రామ్ చేశాడని.. బ్రిటిష్ నాటి సీక్రెట్ ఏజెంట్‌గా మెప్పించాడని చెబుతున్నారు. అయితే పాజిటివ్ టాక్‌తో మొదలైన ఈ సినిమా తొలి రోజు మంచి కలెక్షన్స్ సాధించింది. ఈ సినిమా ఫస్ట్ డే కలెక్షన్లు చూసుకుంటే.. తొలిరోజు వరల్డ్ వైడ్‌గా రూ.4.92 కోట్ల వసూళ్లను రాబట్టింది. కల్యాణ్‌రామ్ గత సినిమా బింబిసార తొలిరోజు రూ.9 కోట్ల వరకు వసూళ్లను సొంతం చేసుకోగా.. ఆ సినిమా దరిదాపుల్లోకి కూడా డెవిల్ నిలవకపోవడం విశేషం. ఇక సలార్ లాంటి మాస్ మసాలా మూవీకి జనాలు ఎక్కువగా వెళుతుండడంతో ఆ సినిమా కలెక్షన్లు డెవిల్ సినిమా డే 1 కలెక్షన్స్ పై ఇంపాక్ట్ చూపించాయి. రానున్న రెండు రోజులు వీకెండ్ కావడంతో ఈ సినిమా కలెక్షన్స్ పెరిగే అవకాశం ఉందని చిత్రబృందం అలోచిస్తుంది. సినిమా కథలోకి వెళితే.. 1945 లో బ్రిటిష్ సైన్యం నేతాజీని పట్టుకోవడాని పన్నాగాలు పన్నుతుంటుంది. నేతాజీ ఇండియా వస్తున్నారని సీక్రెట్ ఏజెంట్స్ ద్వారా బ్రిటిష్ జనరల్ కు సమాచారం అందుతుంది. అదలావుండగా.. రాసపాడు జమిందారు కూతురు విజయని ఎవరో హత్య చేస్తారు. ఈ కేసుని విచారించడానికి బ్రిటిష్ సీక్రెట్ ఏజంట్ డెవిల్ (కళ్యాణ్ రామ్)ని రంగంలో దిగుతాడు. తర్వాత ఏమైయింది ? అసలు నేతాజీని పట్టుకోవానికి, విజయ హత్యకు లింక్ ఏమిటనేది చిత్రకథ.

## అమిర్ తనయ ఐరా లవ్‌మ్యారేజ్


### 3న ముంబైలో ఘనంగా జరిపేందుకు ఏర్పాట్లు



బాలీవుడ్ స్టార్ హీరో ఆమిర్‌ఖాన్ కుమార్తె ఐరా ఖాన్ పెళ్లి వేడుకకు అంతా సిద్ధమవుతోంది. తన ఫిట్‌నెస్ ట్రైనర్ అయిన నుపుర్ శిఖరే ని ఐరా ఖాన్ ప్రేమించి పెళ్లాడబోతోంది. కుమార్తె ప్రేమను ఆమిర్ ఖాన్ అంగీకరించడమే కాకుండా.. వారి పెళ్లిని అంగరంగ వైభవంగా జరిపేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఐరా, నుపుర్‌ల నిశ్చితార్థం 2022 నవంబర్ 18న జరగగా.. పెళ్లి 2024 జనవరి 3వ తేదీన ముంబైలోని 'తాజ్ ల్యాండ్స్ ఎండ్ హోటల్'లో వైభవంగా జరిపేందుకు ఏర్పాట్లన్నీ పూర్తయినట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే వీరి పెళ్లికి సంబంధించి ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్ ఓ రేంజ్‌లో జరుగుతున్నాయి. ఇరు కుటుంబాల సంప్రదాయాల ప్రకారం.. ప్రీ వెడ్డింగ్ పనులను జరుపుకుంటూ వస్తున్నారు. రీసెంట్‌గా ముంబైలో ఓ గ్రాండ్ పార్టీని జరిపినట్లుగా కొన్ని ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ పార్టీలో ఐరా, నుపుర్ ఒకరినొకరు చూసుకుంటున్న ఫొటోలు ప్రస్తుతం ట్రెండ్ అవుతున్నాయి. ఇక వీరి మ్యారేజ్ రిసెప్షన్‌కు సంబంధించి బాలీవుడ్‌లో ఓ వార్త హల్‌చల్ చేస్తోంది. న్యూ ఇయర్ కావడంతో.. ఆ సెలబ్రేషన్స్‌లో బిజీగా ఉన్న సెలబ్రిటీలు ఈ పెళ్లికి హాజరు కావడం కష్టం అని భావించిన ఆమిర్ అండ్ ఫ్యామిలీ.. రిసెప్షన్‌ను మాత్రం భారీ స్థాయిలో గ్రాండ్‌గా నిర్వహించాలని ఎ÷-లాన్ చేస్తున్నట్లుగా తెలుస్తోంది. జైపూర్‌లో లావిస్ రిసెప్షన్‌ను ప్లాన్ చేశారని, ఈ రిసెప్షన్‌కు సినీ, రాజకీయ ప్రముఖులెందరో హాజరుకానున్నారనేలా టాక్ వినిపిస్తోంది. ఐరా, నుపుర్‌ల విషయానికి వస్తే.. ఆమిర్ ఖాన్ ఫిట్‌నెస్ ట్రైనర్ అయిన నుపుర్ వద్ద.. ఐరా కూడా ఫిట్‌నెస్ పాఠాలు నేర్చుకునేది. ఆ సమయంలో వీరిద్దరి మధ్య స్నేహం ఏర్పడి.. ఆ తర్వాత ప్రేమగా మారింది. ఆ తర్వాత వారి ప్రేమను పెద్దవాళ్లకి తెలియజేయడం.. ఇరు ఫ్యామిలీ మెంబర్స్ వారి పెళ్లికి అంగీకరించడం వంటివి చకచకా జరిగిపోయాయి.

# నాగబాబు..వర్మల మధ్య పోస్టుల యుద్ధం

### పరస్పర విమర్శలతో వేడెక్కుతున్న రాజకీయం





మెగా బ్రదర్ నాగబాబు, రామ్ గోపాల్ వర్మల మధ్య మరోసారి మాటల యుద్ధం ముదురుతోంది. రీసెంట్‌గా వర్మ ఓ ఛానల్‌లో తనని టా÷-గ్గ్÷ట్ చేస్తూ ప్రసారాలు చేశారని.. అందుకు సంబంధించిన వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీనిపై నాగబాబు సోషల్ మీడియా వేదికగా వ్యంగ్యంగా స్పందించారు. నాగబాబు చేసిన పోస్ట్‌కు వర్మ కూడా అదే విధంగా ఎక్స్ వేదికగా రియాక్ట్ అయ్యారు. వర్మ రిప్లైకి మరోసారి నాగబాబు థ్రెడ్స్ వేదికగా స్పందిస్తూ 'కీర్తిని కోల్పోయిన కీర్తిశేషులు వర్మ గారికి నా ప్రగాఢ సానుభూతి' అంటూ షాకింగ్‌గా స్పందించారు. వర్మ గారు మీరు నా పోస్ట్‌కి స్పందించినందుకు చాల సంతోషంగా ఉంది కొంచెం షాక్‌కి కూడ గురయ్యాను. ఎందుకంటే మీరు చనిపోయి దాదాపు ఇరవై ఏళ్లు దాటింది ఇంకా బతికున్నాను అనుకుని తిరుగుతున్నారు. మీ ఆత్మ మాత్రమే తిరుగుతోంది అది గ్రహించాలి మీరు, ఏదోక రూపంలో నా పోస్ట్‌కి బదులు ఇచ్చినందుకు సంతోషం, ఎప్పటికి మీ ఆత్మకి శాంతి కలగాలని కోరుకుంటున్నాను. కీర్తిని కోల్పోయిన కీర్తిశేషులు వర్మ గారికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను... అని మెగాబ్రదర్ నాగబాబు థ్రెడ్స్‌లో పోస్ట్ చేశారు. అంతకు ముందు.. ప్రాణహాని ఉందని ఫిర్యాదు చేసిన వర్మను ఉద్దేశించి.. ఆర్జీవీ గారిపై అటువంటి వ్యాఖ్యలు చేయడం తప్పు.. నేను కూడా వాటిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఆర్జీవీగారూ మీరేం భయపడకండి.. మీ జీవితానికి ఏ డోఖా లేదు. మీ ప్రాణానికి ఏ అపాయం వాటిల్లదని నేను హామీ ఇస్తున్నాను. ఎందుకంటే.. ఆంధ్రప్రదేశ్‌లో.. ఆ మాటకొస్తే ఇండియాలో ఏ పనికిమాలిన వెధవ మీకెటువంటి హాని తలపెట్టడు. ఎందుకంటే హీరో, విలన్ కొట్టుకుంటుంటే మధ్యలో కమెడియన్ గాడ్ని ఎవడు చంపడు కదా.. మీరేం వర్రీ అవకండి. నిశ్చింతగా, నిర్భయంగా ఓ ఓడ్కా పెగ్గేసి పడుకోండి. మీ శ్రేయోభిలాషి' అంటూ నాగబాబు పోస్ట్ చేశారు. ఈ పోస్ట్‌కు వర్మ స్పందిస్తూ.. 'సార్ నా కన్నా పెద్ద కమెడియన్ ఎవడంటే.. నా సినిమాలో మీరు.. మీ తమ్ముడి దగ్గర డబ్బులడుక్కుని టీ తాగి పడుకోండి అని పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఈ పోస్ట్‌లను చూసిన వారంతా.. మళ్లీ నాగబాబు, వర్మల మధ్య యుద్ధం మొదలైందిరో.. అంటూ కామెంట్స్ చేస్తుండటం గమనార్హం.

# రెండేళ్ల కష్టమే.. మా డెవిల్

### హీరో నందమూరి కళ్యాణ్ రామ్




నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా నటించిన లేటెస్ట్ మూవీ 'డెవిల్'. ది బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్ అనేది ట్యాగ్‌లైన్. అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా దర్శకనిర్మాతగా ఈ సినిమాను రూపొందించారు. డిసెంబర్ 29న ప్రపంచ వ్యాప్తంగా సినిమా భారీ స్థాయిలో విడుదలైన ఈ సినిమా మంచి స్పందననే రాబట్టుకుంటోంది. ఈ నేపథ్యంలో చిత్రయూనిట్ హైదరాబాద్‌లో చిత్ర సక్సెస్‌ను సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో నందమూరి కళ్యాణ్ రామ్ మాట్లాడుతూ 'మా 'డెవిల్' సినిమాను పెద్ద సక్సెస్ చేసిన నందమూరి అభిమానులు, తెలుగు ప్రేక్షకులందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. అందరికీ రుణపడి ఉంటాను. సినిమా సక్సెస్ అయితే ఇండస్ట్రీ అంతా బావుంటుంది. కాబట్టి సినిమా సక్సెస్‌లో భాగమైన అందరికీ థాంక్స్. రెండేళ్ల కష్టమే మా 'డెవిల్' చిత్రం. 1940 బ్యాక్‌డ్రాప్ చేయటం అంత సులభం కాదు. శ్రీకాంత్ ఏడాది పాటు కథతో ట్రావెల్ అయ్యారు. ఈ సినిమా స్టార్ట్ చేసిన కొన్ని రోజులకు సౌందర్ రాజన్‌గారికి గుండె ఆపరేషన్ జరిగింది. డాక్టర్స్ మూడు నాలుగు నెలలు రెస్ట్ అవసరం అని చెప్పినా పదెనిమిది రోజుల్లోనే సెట్స్‌లోకి అడుగు పెట్టేశారు. ఇది సినిమాపై ఆయనకున్న ప్రేమను తెలియజేస్తుంది. మా ప్రొడ్యూసర్ మరియు డైరెక్టర్ అయిన అభిషేక్ నామా.. బ్జడెట్ విషయంలో కాంప్రమైజ్ కాకుండా ఖర్చు పెట్టి మంచి ప్రొడక్షన్ వేల్యూస్‌తో అద్భుతంగా డైరెక్ట్ చేశారు. వాసుగారు, మోహిత్, నవీన్ అందరూ మిగతా ప్రొడక్షన్ వ్యవహారాలను చక్కగా డీల్ చేశారు. టీమ్ అంతా ఎంతో కష్టపడ్డాం. 'బింబిసార' రేంజ్ డైలాగ్స్ వస్తాయా అని అనుకున్నాను. కానీ 'డెవిల్' సినిమా డైలాగ్స్‌కు ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ ఇచ్చారు. కథ, స్క్రీన్‌ప్లేను అందరూ అభినందిస్తున్నారు. మా ఆర్ట్ డైరెక్టర్ గాంధీగారు ఎక్సలెంట్ సెట్ వేశారు. నా సినిమాల్లో 'డెవిల్' బెస్ట్ సెట్స్‌తో చేశాం. వెంకట్ మాస్టర్ యాక్షన్ సీక్వెన్సులను అద్భుతంగా చేశారు. ఎడిటర్ తమ్మిరాజుగారితో 'పటాస్' నుంచి మంచి అనుబంధం ఉంది. ఇప్పటికీ అదే అనుబంధం కొనసాగుతోంది. మా కాస్ట్యూమ్ డిజైనర్ రాజేష్ చాలా రీసెర్చ్ చేసి సినిమాలో కొత్త ఫీల్‌ను తీసుకొచ్చారు. కాస్ట్యూమ్స్‌ను ఇటలీ నుంచి తీసుకొచ్చారు. ప్రతీ సీన్ కొత్తగా అనిపించింది. ఇక నటీనటుల విషయానికి వస్తే షఫీగారు చాలా ముఖ్యమైన పాత్రలో నటించారు. ఇంకా సంయుక్తా మీనన్, మాళవికా నాయర్ సహా అందరికీ థాంక్స్. హర్షవర్ధన్ సంగీతం ఎలా ఇస్తారోనని అనుకున్నాను. ఎందుకంటే ఈ సినిమాకు బ్యాగ్రౌండ్ స్కోర్ మెయిన్ పిల్లర్ హర్ష ఎలా ఇస్తాడోనని అనుకున్నాను. అయితే దర్శక నిర్మాత అభిషేక్ గారు నమ్మకంతో ముందుకెళ్దామని నాకు చెప్పారు. యానిమల్‌తోనూ తను మరో సక్సెస్ కొట్టారు.. తనకు థాంక్స్. శ్రీకాంత్ విస్సా చాలా మంచి కథను అందించారు. త్వరలో 'డెవిల్ 2' కూడా ఉంటుంది. కారైకుడిలో 'డెవిల్' షూట్ చేస్తున్నప్పుడు శ్రీకాంత్ 'డెవిల్ 2' ఐడియా చెప్పారు. నాకు బాగా నచ్చిందని అన్నారు.

## సంక్రాంతికి రెడీ అవుతున్న గుంటూరు కారం

### కుర్చీ మడతపెట్టి..పాట సూపర్



టాలీవుడ్ స్టార్ హీరో మహేశ్‌బాబు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబోలో వస్తున్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ గుంటూరు కారం. ఎస్ఎస్ఎంబీ 28గా వస్తోన్న ఈ చిత్రంలో శ్రీలీల, మీనాక్షి చౌదరి కథనాయికలుగా నటిస్తున్నారు. ఈ చిత్రం రానున్న జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. అయితే తాజాగా ఈ సినిమా నుంచి 'కుర్చీ మడతపెట్టి' అనే పాట ప్రోమోను మేకర్స్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ఇక ఈ ప్రోమో చూస్తే.. మహేశ్‌బాబు, శ్రీలీల ఊరమాస్ స్టెప్పులతో థియేటర్లలో మోత మోగించడం ఖాయమని తెలిసిపోతుంది. టైటిల్‌కు తగ్గట్టుగానే ఘాటెక్కిస్తూ.. ఈ పాట సినిమాకే హైలెట్‌గా నిలిచిపోనుందనడంలో ఎలాంటి సందేహం లేదని అభిమానులు అనుకుంటున్నారు. అయితే ఈ పాట ఇంత రేంజ్‌లో సక్సెస్ అవ్వడానికి కారణం కుర్చీ తాత. కుర్చీ తాత సరదాకి 'కుర్చీ మడతపెట్టి' అనే డైలాగ్ చెప్పిన విషయం తెలిసిందే. దీంతో ఈ డైలాగ్ సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అయ్యింది. ఇక ఈ డైలాగ్‌ను హుకప్ లైన్ గా తీసుకుని రామజోగయ్య శాస్త్రి గుంటూరు కారంలో ఏకంగా ఒక పాటనే రాశాడు. అయితే తన డైలాగ్‌ను గుంటూరు కారం సాంగ్‌లో పెట్టడంపై తాజాగా కుర్చీ తాత స్పందించాడు. గుంటూరు కారంలో నా డైలాగ్‌తో రాసిన పాటను మహేశ్‌బాబు పాడి డ్యాన్స్ చేయడం చాలా సంతోషంగా ఉంది. అంత గొప్ప నటుడు నా డైలాగ్ లు పాట రూపంలో చేసి డాన్స్ చేయడం సంతోషంగా అనిపించింది. నేను అభిమానులకు ఒక్కటే చెప్పాలనుకుంటున్న జనవరి 12 నాడు గుంటూరు కారం రిలీజ్ అవుతుంది. ఇంకా సినిమా విడుదలకు రెండు వారలు టైం ఉంది. ఒకవేళ నాకు అవకాశం ఇస్తే మహేష్ బాబుతో ఆ పాటలో ఒక్క చరణానికి అన్న డ్యాన్స్ చేస్తా అంటూ కుర్చీ తాత చెప్పుకోచ్చాడు.

## అభిమానులే నా హృదయ స్పందన

### నటి నయనతార మనోగతం



దేశీయ సినిమాలో అత్యధిక పారితోషికం అందుకుంటున్న కథానాయికల్లో నయనతార ఒకరు. దక్షిణాది అభిమానులు ఆమెను లేడీ సూపర్‌స్టార్‌గా అభివర్ణిస్తారు. వాణిజ్య చిత్రాల కథానాయికగానే కెరీర్‌ను ఆరంభించిన ఈ అమ్మడు అనంతర కాలంలో పంథా మార్చుకుంది. మహిళా ప్రధాన చిత్రాల ద్వారా తిరుగులేని స్టార్‌డమ్‌ను సొంతం చేసుకుంది. ఈ భామ సినీరంగంలో ఇరవై ఏండ్ల ప్రయాణాన్ని పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా అభిమానులకు సోషల్ మీడియా వేదికగా కృతజ్ఞతలు తెలిపింది. 'అభిమానులే నా హృదయ స్పందన. నన్ను నడిపించిన శక్తి మీరే. కెరీర్‌లో అపజయాలు ఎదురైన ప్రతీసారి చేయూతనందించి నాలో నైతిక ?స్థైర్యాన్ని నింపారు. మీవల్లే ఈ ఇరవైఏండ్ల ప్రయాణం సాధ్యమైంది. మీ అందరి ఆనందాన్ని ఈ రోజు నేను సెలబ్రేట్ చేసుకుంటున్నా. మీ ప్రేమ, ఆదరణ ఇలాగే ఉండాలని కోరుకుంటున్నా' అని నయన తార ట్విట్టర్ పోస్ట్‌లో పేర్కొంది. దక్షిణాదిలో తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్న నయనతార..'జవాన్' చిత్రం ద్వారా బాలీవుడ్‌లో అరంగేట్రం చేసి అక్కడ కూడా భారీ విజయాన్ని దక్కించుకుంది. ప్రస్తుతం నయనతార తమిళంలో అన్నపూరాణి, టెస్ట్, మన్నన్‌గట్టి సిన్స్ 1960 చిత్రాల్లో నటిస్తున్నది.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
31-12-2023


పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేసి,

# విద్యార్థులందరికీ ఉచిత బస్ పాస్ ఇవ్వాలి

**పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలేబోయిన కిరణ్**



సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల కేంద్రంలోని రాఘవేంద్ర జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసిన సమావేశంలో పి.డి.ఎస్.యు రాష్ట్ర ఉపాధ్యకుడు పోలేబోయిన కిరణ్ మాటలాడుతూ పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు-రీయింబర్స్మెంట్ విడుదల చేసి, లింగ బేధం లేకుండా విద్యార్థులందరికీ ఉచిత బస్ పాస్ ఇచ్చి, విద్యారంగానికి ప్రాధాన్యత ఇవ్వాలిని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ అహంకారం, నియంతృత్వం తారస్థాయి చేరడం, విద్యార్థి, నిరుద్యోగుల,ప్రజల సమస్యలను గాలికి వదలడంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్స రాల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తెలిపారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలు తాము అధికారంలోకి వస్తే పేద, మధ్యతరగతి విద్యార్థుల చదువుకు ఏటువంటి ఆటంకాలు లేకుండా తగిన రకాల వసతులు సౌకర్యాలు కల్పిస్తామని విస్తృతంగా తమతమ వేదికల్లో, మ్యానిఫెస్టోలో ప్రచారం చేశారు. అది నమ్మిన ప్రజలు విద్యార్థులు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో విద్యార్థులకు బస్ పాస్ ఛార్జీలు విపరీతంగా ఉండడంతో అవి తగ్గించాలని వివిధ సందర్భాల్లో విద్యార్థులు ఉద్యమాలు నిర్వహించారని తెలిపారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలోనైన విద్యార్థులందరికి ఉచితంగా బస్ పాస్ లు ఇచ్చి, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పి.డి.ఎస్.యు జిల్లా నాయకులు జక్కుల సుధాకర్, లింగస్వామి, సమీర్, యశ్వంత్, సందేశ్, సాయి, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## మూసేసిన బళ్లను తెరిపించండి

(మొదటి పేజీ తరువాయి)..

మన ఊరు, మన బడి కార్యక్రమంలో జరిగిన పనుల పురోగతిని సమీక్షించారు. ఈ కార్యక్ర మంలో ఇంకా మిగిలిపోయిన పనులన్నిం టినీ పూర్తి చేసి, రాష్ట్రంలోని అన్ని పాఠశాలలను ఉత్తమ పాఠశాలలుగా తీర్చిదిద్దాలన్నారు. ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీలల్లో ఉన్న అవాంతరాలపై దృష్టి సారించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. బదిలీల అంశంలో ఉన్న అవాంతరాలను, అభ్యంతరాలను అధిగమించడానికి ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో చర్చలు జరపాలని, ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలని సూచించారు. విద్యాలయాలకు విద్యుత్తు బిల్లులకు సంబంధించి కేటగిరి మార్పునకు తీసుకోవాల్సిన చర్యల గురించి అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ సూచనలను చేశారు. విద్యాలయాలకు వ్యాపార, పారిశ్రామిక కేటగిరి కింద బిల్లులు వసూలు చేయడంపై తగిన ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించాలన్నారు. పాఠశాలల్లో స్వీపర్లు, పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేయడానికి ఉన్న మార్గాల గురించి అధికారులను తగిన ఆదేశాలను జారీ చేశారు. రాష్ట్రంలోని పది ఉమ్మడి జిల్లాల్లో స్కిల్ యూనివర్సిటీలను ఏర్పాటు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి ప్రకటించారు. విద్యాశాఖకు చెందిన పలు అంశాలపై నేడు ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నత విద్య మండలి ఛైర్మన్ ప్రో.లింబాద్రి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, పాఠశాల విద్యా శాఖ దేవసేన, సీఎంఓ అధికారులు శేషాద్రి, షా-నవాజ్ కాసీం తదితర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రారిశ్రామిక అవసరాలకు కావాల్సిన నైపుణ్యంగల ఉద్యోగాలను సాధించే విధంగా ఈ స్కిల్ యూనివర్సిటీలు ఉండాలని అన్నారు. వీటిలో ఉపాధి ఆధారిత స్వల్పకాల, దీర్ఘకాల కోర్సులను ప్రవేశ పెట్టాలని పేర్కొన్నారు.ఇందుకు గాను, విద్యా శాఖ, పరిశ్రమల శాఖ, కార్మిక శాఖల కార్యదర్శులతో ప్రత్యేక కమిటీ వేసి తగు ప్రతిపాదనలను సమర్పించాలని సీఎస్‌ను ఆదేశించారు.

## అయోధ్యలో ప్రధాని మోడీ ఆసక్తికర పర్యటన

**సామాన్యురాలి ఇంట్లో తేనీరు సేవనం**

**అయోధ్య,డిసెంబర్30 :** ప్రధాని నరేంద్ర మోదీ అయోధ్య పర్యటనలో ఓ ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. తన పర్యటన షెడ్యూల్‌లో లేనప్పటికీ ఆయన స్వయంగా ఓ సామాన్యుడి ఇంటికి వెళ్లి వారితో ముచ్చటించారు. వివరాల్లోకి వెళ్తే.. రూ.15 వేల కోట్లకు పైగా ఖర్చు తో అయోధ్యలో చేపట్టిన అభివృద్ధి పథకాలను ప్రధాని మోదీ శని వారం ప్రారంభించారు. తన పర్యటనలో భాగంగా పీఎం ఉజ్వల పథకం లబ్దిదారులైన మీరా అనే మహిళ ఇంటికి వెళ్లారు. మీరా, ఆమె భర్త సూరజ్, పిల్లలు, ఇతర కుటుంబ సభ్యులతో ప్రధాని మోదీ కాసేపు సరదాగా ముచ్చటించారు.

## సింగరేణికి 19వేల కోట్ల అప్పులు

(మొదటి పేజీ తరువాయి)..

రూ.81514 కోట్ల అప్పులు చేసిందన్నారు. ప్రభుత్వం నుండి డిస్కంలకు రూ.28000 కోట్ల బకాయి పడి ఉన్నామన్నారు. తాము ఉంటేనే కరెంట్ సాధ్యం అని చెప్పిన గత ప్రభుత్వం రాష్ట్రాన్ని తాక ట్టు పెట్టిందన్నారు. విద్యుత్ కొనడానికి 30 వేలకోట్ల రూపాయల 59580 కోట్ల పవర్ పరిచేజ్ మీద అప్పు చేసిందన్నారు. రాష్ట్ర విబజన నాటికి రూ.7250 కోట్ల బకాయి మాత్రమే ఉందన్నారు. యాదాద్రి పవర్ ప్రాజెక్ట్‌కు రూ.50,000 కోట్ల అప్పు ఉందన్నారు. వాస్తవాలు అన్నీ కూడా అసెంబ్లీలో శ్వేతపత్రం ద్వారా విడుదల చేశామన్నారు. అప్పుల నుంచి విముక్తులై గాడిలో పెట్టడానికి నిరంతరం శ్రిమస్తున్నామని, సమీక్షిస్తున్నామని ,గట్టెక్కే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఇవన్నీ గాలి లెక్కలు కాదని చెప్పుకొచ్చారు. ఉన్నరికార్డ్స్ ప్రకారం అందిస్తున్నట్లు తెలిపారు. పవర్ సెక్టార్‌ను గత ప్రభుత్వం పీకలదాకా ముంచేయగా.. ఈ ప్రభుత్వం ఈ అప్పుల నుంచి బయటపడటానికి ప్రయత్నం చేస్తుందన్నారు. బీటీపీఎస్ సూపర్ క్రిటికల్ టెక్నాలజీ వాడుకొని పర్యావరణానికి హని కలుగకుండా మేధావుల సూచనల మేరకు ముందుకు వెళ్తామన్నారు. ఇప్పుడున్న బీటీపీఎస్ వలన చాలా ఇబ్బందులు ఉన్నాయని...దీనిని అధిగమించే ప్రయత్నం చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. గత ప్రభుత్వం ప్రతి శాఖను అప్పుల్లో ముంచిందని డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క అన్నారు. విద్యుత్ కొనుగోలు కోసం భారీగా అప్పులు చేసి వెళ్లారని మండిపడ్డారు. ప్రస్తుతం విద్యుత్ కొనుగోలు కింద రూ.59,580 కోట్ల బకాయిలు పెండింగ్ ఉన్నాయన్నారు. 'భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ , యాదాద్రి పవర్ స్టేషన్ పెడుతున్నామంటూ భారీగా అప్పులు చేశారు. రాష్ట్రాన్ని భయంకరమైన స్థితికి తెచ్చారు. అందుకే అసెంబ్లీలో శ్వేత పత్రాలు విడుదల చేసి కొంత మేర వాస్తవాలను ప్రజలకు వివరించే ప్రయత్నం చేశాం. ప్రస్తుత పరిస్థితుల్లో ఓ ప్రణాళిక, ముందుచూపుతో అడుగులు వేయాల్సి ఉంది. ప్రతి శాఖలోనూ తాజా పరిస్థితులపై సంబంధిత అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నాం. క్షేత్రస్థాయిలో ప్రాజెక్టుల వద్దకు వెళ్లి పరిస్థితులు తెలుసుకుంటున్నామని తెలిపారు. తమతోనే కరెంట్ అని చెప్పి గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ శాఖను అప్పుల్లోకి నెట్టారని సింగరేణికి రూ.19 వేల కోట్లు బకాయి పడ్డారని భట్టి తెలిపారు. అన్ని ప్రాజెక్టులను సందర్శించి వాటిపై సమగ్ర సమాచారం సేకరించి ప్రజల ముందుకు తెస్తామని స్పష్టం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.81,514 కోట్ల అప్పులు చేసిందని, ప్రభుత్వం నుంచి డిస్కంలకు రూ.28 వేల కోట్ల బకాయి పడి ఉన్నామని వివరించారు. యాదాద్రి పవర్ ప్రాజెక్టుకు రూ.50 వేల కోట్ల అప్పు ఉందని అన్నారు. భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ సూపర్ క్రిటికల్ టెక్నాలజీ వాడుకొని పర్యావరణానికి హాని కలగకుండా నిపుణుల సూచనలతో ముందుకు వెళ్తామన్నారు.

నూతన సంవత్సర వేడుకలకు

## పోలీస్‌శాఖ అనుమతి తప్పనిసరి

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినమైన చర్యలు ఎస్సై బి.సాయికుమార్**

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



నూతన సంవత్సర వేడుకల గురించి ప్రత్యేకమైన కార్యక్రమాలకు లేదా ఈవెంట్లకు పోలీస్ శాఖ నుంచి అనుమతులు తీసుకోవలెను. ఎవరైనా చట్ట నిబంధనలు ఉల్లంఘించి నూతన సంవత్సర వేడుకల పేరుతో ఏదైనా మ్యూజికల్ లేదా ఎంటర్టైన్మెంట్ లేదా ఈవెంట్ కార్యక్రమాలను ప్రత్యేకంగా నిర్వహిస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయి. ఎవరైనా ఇటువంటి కార్యక్రమాల పేరుతో, టికెట్లు/ ఎంట్రీ ఫీజుల రూపంలో ప్రజల నుండి డబ్బులు వసూలు చేస్తే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.నూతన సంవత్సరం మొదటి రోజు ఏ కుటుంబం విషాదకర ఘటనతో ఆరంభం కాకుండా అన్ని జాగ్రతలు తీసుకోవాల్సింది గా కోరుచున్నాము.ముఖ్యంగా తల్లిదండ్రులు తమ యుక్త వయసు పిల్లలకు, మరీ ముఖ్యంగా మైనర్ పిల్లలకు, బైక్స్/ కార్లను ఇచ్చినచో, వారు అట్టి వాహనాలను నిర్లక్ష్యంగా లేక మద్యం, మత్తు పదార్థాలు సేవించి నడపడం వలన ప్రమాదాలు జరిగి, దాని వలన వారికి గానీ లేక వారివల్ల ఇతరులకు ప్రమాదం జరిగే అవకాశం ఉంటుంది. కావున ఈ విషయంలో తల్లితండ్రులు అప్రమత్తతో ఉండాలని విజ్ఞప్తి. ఈ సందర్భంగా "డ్రంకెన్ డ్రైవింగ్ " కేసులు నమోదు చేసేందుకు, అతివేగం/ప్రమాదకరంగా వాహనాలు నడిపేవారు మరియు ట్రిబుల్ రైడింగ్ నడిపే వారి కొరకు ప్రత్యేక బృందాలను కూడా ఏర్పాటు చేయడం జరుగుతున్నది. కావున 31వ తేదీ అర్ధరాత్రి ఒంటిగంట తరువాత ఎవరైనా రోడ్లపై అనవసరంగా సంచరిస్తూ ఉండే వారిపై న్యూసెన్స్ కేసు బుక్ చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోబడుతాయి. దయచేసి ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి తమ తమ వేడుకలను అర్ధరాత్రి ఒంటిగంటలోపు పూర్తిచేసుకుని తమతమ ఇళ్లకు వెళ్లాలని విజ్ఞప్తి. అంతేకాకుండా నూతన సంవత్సర వేడుకల పేరుతో ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా రోడ్లపై న్యూసెన్స్ చేసినా, లేక ఈవ్ టీజింగ్ లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిని అరెస్ట్ చేసి జైలుకు పంపడం జరుగుతుంది. ప్రజలందరూ పోలీసు వారి తో సహకరించి పూర్తి శాంతియుత మరియు ఆహ్లాదకరమైన వాతావరణం లో నూతన సంవత్సర వేడుకలు సంతోషంగా జరుపుకోవాలని బోనకల్ ఎస్సై బి సాయి కుమార్ తెలిపారు

పసుపు నూరి అమృతమూర్తికి ఘనంగా నివాళులర్పించిన

# భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

యాదాద్రి భువనగిరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పసుపునూరి నాగ భూషణం తల్లి కీర్తిశేషులు పసుపునూరి సత్యలక్ష్మి దశదినకర్మ సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని కీర్తిశేషులు సత్య లక్ష్మి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను ఆయన కలిసి ఓదార్చి మనోధైర్యంతో ఉండాలని హితవు పలికారు. ఈ సందర్భంగా ఆమె కుమారుడు పసుపు నూరి మనోహర్‌తో పాటు కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఇష్ట బంతి అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.

ఎమ్మెల్యేతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, బాజీ ఉమ్మడి జిల్లా జిల్లా పరిషత్ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, పిసిసి నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్, యాదాద్రి భువనగిరి జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం, మంచి కంటి వెంకటేశం, వ్యాపారస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066